21. 12. 44.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

3001133

Founder : K. NAGESWARA ROW

VOL 31 THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 21-12-1944 No 215

కార్మికపక్ష కార్యవర్గం వద్దకు రాయబారం

మహాసభ తీర్మానాలు ఆచరణలోకి వచ్చేలా చూడుడని భారతీయుల విజ్ఞప్తి

లండన్, డిసెంబరు 18: జైళ్ళలో ఉన్నవారినందరినీ విడుదల చేయాలి. భారత జాతీయ కాంగ్రెస్ 'అక్రమ సంస్థ' అన్నదానిని తొలగించాలి. ప్రధాన రాజకీయ పక్షాల ప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి. అన్నకోరికలను తెలిపేందుకుగాను ఇక్కడి భారతరాజకీయ సంస్థలవారు కార్మికపక్షం కార్యవర్గంవద్దకు ఒకరాయబారం పంపనున్నారు.

కార్మికపక్షం సమావేశంలో ఈమధ్య భారతదేశం విషయమై జరిగిన తీర్మానాన్ని పురస్కరించుకొని వీరు ఇందుకు ఉద్దేశించారు. ఈ సంస్థలో భారతీయ విద్యార్థిసంస్థ కూడా ఉంది.

కార్మికపక్షంలోని బహుళ సంఖ్యాకుల నిర్ణయాన్ని మంత్రివర్గంలోని తమ ప్రతినిధులద్వారా ఆచరణలోకి రప్పించవలసిన బాధ్యత కార్యవర్గంమీద ఉంది అన్న దానిని ఆధారంగా తీసుకుని వీరు వాదన చేస్తారట.

ఈ రాయబారవర్గంలోకి స్ట్రాబోల్గీ, ప్రిట్, ఆక్లండ్ మొదలైన భారత మిత్రులు సహకారం ఉంటుంది. భారతమిత్రులు చాలామంది ఈ రాయబార వర్గంవారి ఉద్దేశాలతోనే కొత్తగా భారత సహాయకార్యదర్శగదనికి వచ్చిన లిప్టోవెల్ ప్రభువుకు తరచు కలుసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీరిలో ప్రముఖులైన భారతీయులుకూడా ఉన్నారు. లిప్టోవెల్ ప్రభువు కొంచెం ఈశాన్యపు దృష్టి ప్రదర్శిస్తాడనే ఆశ భారతీయవర్గాలలో కనిపిస్తోంది. ఖైదీలను విడుదల చేయాలని అఖిలభారతత్రివర్ణయూనియన్ కాంగ్రెసువారు చేసిన తీర్మానాన్ని ఎస్. ఎ. డాంగే గారు కార్మికపక్షం కార్యవర్గం వారి దృష్టికి తెచ్చారట. బ్రిటిషుత్రివర్ణయూనియన్ కాంగ్రెసువారికికూడా ఆతీర్మానాన్ని పంపారు. (యు. ప్రె ఆ.)

జర్మనీలో అరెస్టుల కోలాహలం

గోరింగ్‌కు నిర్బంధమా?

స్టాక్‌హోమ్, డిసెంబరు 18: జర్మనీలో అరెస్టుల హడావిడి జాస్తీ ఐనట్లు అనుమానించడానికి వీలులేని వార్తలవల్ల తెలుస్తోంది. రాజకీయంగా 'సందేహించవలసిన వ్యక్తి' అని అనిపించినవారిఁల్లా అరెస్టుచేసిస్తున్నారట.

పశ్చిమ జర్మనీలో ఈ గెస్టాపో చర్యలు ఆరంభమైనాయి. యుద్ధరంగానికి సమీపంలో ఉన్న కొలోన్, ఫ్రాంక్‌ఫర్టు, కార్లస్రూహె, స్టట్‌గార్టు, హాంబర్గ్, బ్రెమెన్ పట్నాలలోకూడా ఇవి జరుగుతున్నాయి. ఇదంతా చూస్తే ఆక్రమిత జర్మనీలో మిత్రమండలి పరిపాలనకు స్థానిక సహకారం దొరకకుండా చేయాలని హిమ్లర్‌కు చాలా ఆదుర్దాగా ఉన్నట్లు కనపడుతుంది.

గోరింగ్‌కు నిర్బంధమా?

గోరింగ్ మళ్లీ నిర్బంధంలో ఉన్నట్లు ఒకవార్త వచ్చింది. అలీని చుట్టాలను చాలామందిని గెస్టాపో జైళ్ళలో వేశారట. గోరింగ్‌ను ఇట్లా చేయడవల్ల హిమ్లర్ మార్గం నిష్కంటకం అయినట్లే. హిమ్లర్ విధానాన్ని వాడీలు 'నేవనల్ బోల్షివిజం' అని పిలుచుకు ముక్కుస్తున్నారు. కార్మిక కర్షకుల మెప్పు పొందేందుకే హిమ్లర్ ఈ కొత్త నినాదాలను సృష్టిస్తున్నాడు.

వార్తాపత్రికల ధరలు

ప్రభుత్వం కొత్త ఉత్తరువు

న్యూఢిల్లీ, డిశంబరు 19: కేంద్ర ప్రభుత్వం వార్తా పత్రికల ధరలు, పుటలు మున్నగువాటిని నిర్ణయిస్తూ కొత్త ఉత్తరువులను జారీ చేసింది.

"1944 వార్తా పత్రికల కంట్రోలు ఆర్డరును అనుసరించి దినపత్రిక సంస్థలన్నీ ప్రకటనకింద వినియోగించుకోవలసిన కాగితాలకు ఎక్కువ వార్తలు లభించేటట్లు చేయడానికిగాను, పరిశ్రమ, పౌరసప్లయి శాఖవారు ప్రకటనల స్థానాన్ని మరొక పరసెంటు తగ్గించారు. ఈ ఉత్తరువు 1945 జనవరి 1వ తేదీన అమలులోకి వస్తుంది. అదే ప్రకారం వార్తాపత్రికల్లో నూ సంచికల్లోనూ ప్రకటనలస్థలం ప్రమాణాన్ని 55 పరసెంటునుంచి 50 పరసెంటుకు తగ్గించవలసి ఉంది.

"ఇప్పటివరకు ఇచ్చిన మూడోవంతు అదనపు కాగితం కోటాను జనవరి 1 నుంచీ సగానికి హెచ్చించడమైంది. స్టాకుఉన్న పత్రికలు తమ కాగితం స్టాకునుంచి ఆతేదీ అగాయితు చెక్‌కోటామీద ప్రతిసెలా అదనంగా సరి కాగితం వినియోగించుకోవచ్చును. అదేవిధంగా పల్పేజ్ (కొనుగోలు) పరిమితులున్నపత్రికలవారు పరిమిట్‌లోఉన్న మొత్తంమీద ఇంకా సగం కోటా తీసుకోవచ్చు. 1944 డిశంబరు తరువాత కొనుగోలు అనుమతులు ఆరుమాసాలకు వర్తిస్తుంది. ఈ కాలానికి పరిమితులున్న పత్రికలు తమ ఆరుమాసాల కాగితాన్నీ ఒకేసారి కొనుక్కోవచ్చును తదనుగుణంగా న్యూస్‌ప్రింట్ విక్రేతలకు కూడా ఉత్తరువులు చేయబడినవి."

ధరలు-వాటికి తగ్గపేజీలూ నిర్ణయిస్తూ పరిశ్రమలు, పౌరసప్లయి శాఖవారు రేపటన ప్రకటన జేసినారు. ఈ నిర్ణయం 1945 జనవరి 1 తేదీనుంచి అమలులోకి వస్తుంది.

వారంలో అన్నిరోజుల్లోనూ వెలువడే పత్రికల విషయంలో

వారానికి పుటలు	సంచిక ధర
56 కు తక్కువకాకుండా	2 అణాలు
56 కు తక్కువై 42 కు తక్కువ కాకుండా	1½ అణా
42 కు తక్కువ 28 కి తక్కువ కాకుండా	1 అణా
28 కి తక్కువైతే	¾ అణా

వారంలో ఒకటి రెండు రోజులు పత్రికలు వెలువడకపోతే

ఒక వారంలో	సంచిక ధర
48 పేజీలకు తక్కువకాకుండా	2 అణాలు
48 కి తక్కువ 36 కి తక్కువ కాకుండా	1½ అణా
36 కు తక్కువై 24 కు తక్కువ కాకుండా	1 అణా
24 పేజీలకు తక్కువైతే	¾ అణా

బెల్జియం, లక్జెంబర్గ్‌లో శత్రు పురోగమనం

జర్మనులు కవచదళాలను బ్రహ్మాండమైన పరిమితిలో ప్రయోగిస్తున్నారు

బెల్జియంలో జర్మన్ పాంజెర్ కాల్బలదళాల ధాటికు రట్టుకోలేక, జనరల్ హాడ్జీ అధ్యక్షతకింద పోరాడుతున్న అమెరికన్ ప్రథమసైన్యం వెనుకంజవేస్తున్నదనీ, ఈ మిత్రసేన ఇదివర కెన్నడూ వెనుకంజవేయలేదనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. జర్మన్ సైన్యం తీవ్రంగా విజృంభించి ముందుకు రోసుకువస్తున్నది.

అనేకగ్రామాలు శత్రువశం

ఇప్పటికి కొన్నివారాలుగా దాస్యవిముక్తి పొంది మిత్రసేనల అధీనంలోవున్న అనేక బెల్జియన్ పట్టణాలను జర్మనులు ఆక్రమించుకున్నారని జాన్‌విల్ హెల్మ్ (రాయిటర్ ప్రత్యేక విలేఖరి) తెలియజేస్తున్నాడు.

శత్రువొత్తిడి ఎక్కువవుతున్నది

అమెరికన్ ప్రథమసైన్యం పై ఫీల్డుమార్షల్ వాన్ రుండ్‌స్టెడ్‌దళాలవొత్తిడి ఘోరంగా పరిణమించింది. మార్మెడీకి నైరుతిదిశగా 4 మైళ్లలోవున్న స్టాక్‌లాట్ పరిసరాలలో జర్మన్‌సైన్యం చేరింది. జర్మనులు వాహనాలను, కవచదళాలను, పారాషూట్ సేనలను అపారంగా ప్రయోగిస్తున్నారు. నార్మండీ యుద్ధానంతరం జర్మనులు ఇంత బ్రహ్మాండమైన సైనికబలాన్ని ఎన్నడు ప్రయోగించలేదు. అపూర్వ ఉధృతంతో యుద్ధంసాగుతున్నట్లు వార్తలు తెలుపుతున్నవి. బెల్జియంలో జర్మన్ యుద్ధబలాలు చొచ్చుకురావడం ఇప్పటికి అయోమయంగానే వున్నది.

భయంకర యుద్ధం

పారిస్, డిసెంబరు 19: బెల్జియం-లక్జెంబర్గునరిహద్దు పొడుగునా భయంకర యుద్ధం సాగుతున్నదని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది. అమెరికన్ ప్రథమ సైన్యంపై జర్మనులు విజృంభించి ఎదురుదాడులు జరుపుతున్నారు. బెల్జియంలో జర్మన్ అగ్రదళం సరిహద్దు దాటి 20మైళ్లవరకుపురోగమించిందని. యుద్ధవిలేఖరులు వ్రాస్తున్నారు.

ఆగ్నేయ బెల్జియంలో మోన్షాకు దక్షిణంగావున్న కట్టణాల సమీపంలో జర్మనులు బాగా ముందుకు రాగలిగారు. జర్మనీ- 'లక్జెంబర్గు సరిహద్దుకు దక్షిణ భాగానికీ, మోన్షాపట్టణ ప్రాంతానికీ మధ్య తీవ్రమైన యుద్ధం సాగుతుంది మిత్రభూతదళాలకు సహాయపడుతున్న ఫ్లైయింగ్ బాంబర్ విమానాలు 95 శత్రు కవచ శకటాలను ధ్వంసంచేసినవి.

అడ్డులేని విజృంభణ

తూర్పుబెల్జియంలోని అడవులద్వారా కొండలపైగా జర్మన్ పాంజర్‌దళాలు నిరాఘాటంగా ముందుకు వస్తున్నవనీ, అస్పష్టంగా అమెరికన్ టాంకు విధ్వంసక ఫిరంగులు మాత్రం శత్రు పురోగమనానికి అడ్డుపడుతున్నవనీ 'సుప్రీమ్' కార్యాలయం ప్రకటన. ఇవి శత్రు విజృంభణ తొలిదళాలో జరిగిన సంఘటనలు.

అమెరికన్ విమానాలు, రాయల్ విమానాలు పురోగమిస్తున్న జర్మన్ పాంజర్ దళాలపై కేంద్రీకృతమైన దాడులు జరిపి శత్రువును చిరాకు పరుస్తున్నవి. జారీలను రైళ్లను మిత్రవిమానాలు ధ్వంసం చేసినట్లయితే శత్రువుకు పెట్రోల్ సదఫరా పెద్ద సమస్య గాపరిణమిస్తుంది.

ముట్టడి సాగిస్తున్న జర్మన్ బలాలపై వేలకొద్దీ మిత్రవిమానాలు దాడులు జరుపుతున్నవి. జర్మన్ టాంకులు మిత్రఫిరంగులకు ఒకమైలుదూరంలోకివచ్చి భస్మమై పోతున్నవి. బెల్జియం ప్రజల రక్షణస్థానాలలో ప్రశ్రయం పొందుతున్నారు. పెద్ద పెట్టున తిరోగమనం సాగించడం అమెరికనులకు కొత్తే అయినప్పటికీ, క్రమపద్ధతిలో అమోఘమైన సాహసంతో వారు కొత్త స్థానాలకు చేరుకున్నారు.

2 వ పేజీ చూడుడు

జపాన్‌సేనలకు హడల్

ఉర్పులావి గ్రామంవారికన్య, నాగదేశంలో నివసిస్తూవుంది. నాగసైనికులను తయారు చేసి జపాన్‌సేనల ప్రతిఘటన సాగిస్తోంది.

యుద్ధసమీక్ష

క్రిస్మస్ తరువాత

లండన్, డిసెంబరు 19: ఈ క్రిస్మస్‌లోగా యుద్ధపరిస్థితిని గురించి ఏమీ చెప్పనని క్రిస్మస్ తరువాత సమగ్రంగా సింహావలోకనం చేయటం మంచిదని చర్చిల్ కామన్స సభలో చెప్పాడు.

భారత దేశంలోను ఆగ్నేయాసియా ఖండంలోను బ్రిటిషు సైనికులు ఎలా ఉంటున్నదీ తెలుపుతూ రేపు ప్రధాని మాట్లాడుతాడు

జెకోస్లావాకియాలో రష్యన్ విజృంభణ

పోలిష్ సరిహద్దుకు 50 మైళ్లలో సోవియట్ సేన

మాస్కో, డిశంబరు 19: మార్షల్ మలినొస్కీ సేనలు చెకోస్లోవాకియాలో మరీ చొచ్చుకుపోయి పోలిషు సరిహద్దుకు 50 మైళ్లకు తక్కువ దూరంలోకి చేరినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. చెకోస్లావాకియాలో, ఈశాన్య హంగరీలో జర్మనుశ్రేణి ప్రమాదస్థితిలో పడిపోయి దని పరిశీలకులు తెలియజేస్తున్నారు.

యుగోస్లావ్ సేనలు జాగ్రెబ్‌కు ఒక మైలు దూరంలో చేరినవి. మాంటెనెగ్రోలోని ప్రధానపట్టణం పొడ్గొరికాకు టిటో సేనల పట్టుమైంది.

అట్లాంటిక్ ప్రణాళిక

స్వరూప వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 19: అట్లాంటిక్ ప్రణాళికమీద ఎవ్వరు సంతకంచేయలేదని దాని నకలుకూడా ఏమీ లేదనీ యూజ్వెల్టు తెలిపాడు. అయితే సంయుక్త జాతుల వాషిగ్టన్ ప్రకటనలో ఈ శాసన విషయం ఉంది కనక అన్నిజాతులవారు దస్కతు చేసినట్లే ననీ చెప్పాడు.

అట్లాంటిక్ ప్రణాళిక అదో పత్రంగా లేదనీ చర్చిలూ, రూజ్వెల్టూ, సమ్నర్ వెల్సూ, అలెగ్జాండర్ కాడోగనూ దిద్దిన కాగితమేననీ దీన్ని ప్రభుత్వాలకి పంపి పత్రికల్లో ప్రచురించవలసిందిగా ఉత్తర్వు చేశామనీ రూజ్వెల్టు చెప్పాడు.

ఈ చారిత్రకమైన దస్తావేజు ఉండాలనీ, నేవనల్ మ్యూజియంలో ఇది కన్పించవలెనని ఇక్కడ లేగిన వివాదం ఇంతతో అంతమైంది.

సూరత్ ఉపాధ్యాయుల ఉపవాస నిర్ణయము

సూరత్, డిశంబరు 18: తమ జీతభత్యముల విషయమున సూరత్ మునిసిపాలిటీవారు చేయుచున్న 'ఘోర అన్యాయము నకు' అసమ్మతి తెలుపుటకుగాను 48 గంటలు ఉపవాసముచేయ ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుల సంఘము వారు నేడు ఏకగ్రీవముగా నిశ్చయించిరి. ఏ తేదీన ఉపవాసము జరుగునో త్వరలో ప్రకటించెదరు. ఈ సమస్యపైకనే డిశంబరు 8 వ తేదీన 400 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 24 గంటలు అన్నము మానియుండిరి. తమ యిబ్బందులను తెలుపుటకు బొంబాయి గవర్నరు వద్దనను, ఒక రాయబారమును పంపుటకుగూడ సభవారు నిశ్చయించిరి. అ. ప్రె.

మహాత్మునికి జ్వరము-పడిసెము

ఆదుర్దాకు కారణములేదు

వార్ధాగంజి, డిసెంబరు 19: గాంధి మహాత్మునికి జ్వరము తగులుచున్నదనియు, పడిసెము పట్టినదనియు తెలియుచున్నది. ఆదుర్దాకు కారణము లేదని వైద్యులు చెప్పుచున్నారు. (అ. ప్రె.)

భారతీయుల స్వాతంత్ర్యపిపాస

ప్రపంచ పరిస్థితులవల్ల సహజంగా కలిగినది

విజయలక్ష్మి పండిట్ ప్రకటన



న్యూయార్కు, డిసెంబరు 19: పండిత జవహర్‌లాల్ నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ గారు నేడు న్యూయార్కు పోస్టు పత్రికాప్రతినిధితో ముచ్చటించుచు యిట్లు చెప్పిరి: "భారతీయుల స్వాతంత్ర్యపిపాస యేదోఒక రాజకీయపక్షము వారి కృషి ఫలితముకాదు. ఆధ్యాత్మికోపితమైన ప్రచారమును కాదు. ప్రపంచపరిస్థితులవల్ల సహజంగా కలిగినది. స్వాతంత్ర్యకాంక్షను గాంధిమహాత్ముడు కలుగజేయలేదు. భారతీయుల స్వాతంత్ర్యవాంఛ కేవలము ఒక 'జాతి'యను కోర్కె మాత్రమే కాదని లోకము గ్రహించిన యెడల యెంత బాగుండును! అసలు స్వాతంత్ర్యానికి సంబంధించిన పెద్ద సమస్యకే ఉపద్రవము వాటిల్లినది.

బ్రిటిషు వారికంటె చాలకాలము పూర్వమే ఫాసిజముకు ప్రతికూలదుగా నుండిన పండిట్ నెహ్రూవంటి వాడు మాత్రమే భారతదేశ సమస్యలను ప్రపంచ సమస్యలను పరిష్కరించుటకు మార్గము చూపగలడు. నాల్గు స్వాతంత్ర్యములకు అర్థ మేమైన యుండవలసిన యెడల, వానికై పోరాడుచున్నట్లుకలకబడు ప్రజలకవి అర్థవంతమైనవిగా నుండవలసి యున్నది. మానవకోటిలో రెండవవంతు ప్రజలు భారతదేశములో నివసించుచున్నారు. చేసిన వాగ్దానములను మాటి మాటికి భంగపరిచి యెడల, ఈ వాగ్దానములలో నమ్మక మెట్లుకలుగును?

ప్రచారము చేయుటకు సేనిచ్ఛటికి రాలేదు. భారతీయుల వాదమువిషయమై ప్రచారము చేయవలసిన అవసరమేలేదు.

కాని భారతదేశమునందిలి వివిధ వర్గముల వారికినిగల విభేదములు తొలగినగాని భారతదేశము స్వాతంత్ర్యమునకు అర్హము కాదని చెప్పువారికి ప్రత్యుత్తరముగా ఒక్కమాట చెప్పెదను. ఒకవేళ భారతదేశములో విభేదము లేవైనా వున్నప్పటికి, ఆంగ్లేయుల అధికారము తొలగువరకు అవి తొలగిపోవు. మొదటి బ్రిటిషు

2 వ పేజీ చూడుడు

గ్రీసువిషయమై పార్లమెంటు సభ్యుల ఆందోళన

పరిస్థితులనుగూర్చి ప్రకటనచేయ బ్రిటిష్ ప్రధాని నిరాకరణ

లండను, డిసెంబరు 19. రేపు కామన్స్‌లో మళ్లీ గ్రీసువిషయమైన ప్రత్యేకచర్చ జరుగుతుంది. పార్లమెంటులోని కార్మికపక్షపాలకవర్గంవారి కోరికపై ఈ చర్చ జరుగుతోంది. చర్చిల్ ఉపన్యాసం చేయవచ్చునని అనుకుంటున్నారు.

ఈ నిర్ణయం జరగుటకుపూర్వం కామన్స్‌లో ఈవిషయమై ప్రస్తావనరాగా గ్రీసువిషయమై మరొక ప్రకటన ఇప్పుడప్పుడే అవసరంలేదు అని చర్చిల్ అన్నాడు గ్రీసువిషయమై ప్రజలు చాలా ఆలజడి చెందుతున్నారనీ కనక క్రిస్టమస్ సెలవలకు ముందే ఇంకో ప్రకటనచేయడం అవసరం అనీ కార్మికనాయకుడు గ్రీన్‌వుడ్ అన్నాడు. ప్రకటన చర్చకు దారితీస్తుందనీ అభిశంసన తీర్మానం వచ్చేటట్లయితే తప్పలట్టి దాకిది సమయంకాదనీ చర్చిల్ అన్నాడు.

ఇక్కడ అభిశంసన తీర్మాన ప్రసక్తే లేదనీ ఆనాటి కానాడు తీసికట్టు అవుతున్న పరిస్థితినిగురించి నిజం తెలుసుకోవాలన్న కోరికేననీ గ్రీన్‌వుడ్ అన్నాడు. (వినండి, వినండి అని కేకలు) పరిస్థితి ఆనాటి కానాడు తీసికట్టు అవుతున్నదన్న దానిని తానంగీకరించడనీ, పైగా చాలా బాగుపడిందనే తన ఉద్దేశమనీ, కనుకనే చర్చకు ఇప్పుడు తొందరలేదనీ చర్చిల్ అన్నాడు.

రీజెన్సీ ఏర్పాటు యెడల గ్రీసురాజు ఆక్షేపణ

ఏథెన్స్, డిశంబరు 19: బ్రిటిషుబలం ఏథెన్స్‌నుంచి పరాస్త్రీకానికి గల బాటను తిరుగుబాటువాదులుండి పూర్తిగా వశపరుచుకున్నాయి గ్రీసు ప్రభుత్వ పోలీసు దళము, జెండార్మీ బ్రిటిషు ఉద్యోగుల సహాయంతో చేటపెట్టు ప్రధాని రాలిస్ కొరకు గాలిస్తున్నాయి. నిన్న యుద్ధం జరుగుతుండగా 400 మంది ఖైదీలు పరారైనారు. వారిలో రాలిస్ ఒకడు. గ్రీసు జర్మనీ చెప్పుచేతలలో ఉండగా రాలిస్ 'గ్రీసు రక్షణదళాన్ని' ఏర్పరచాడు

సైలేస్ లేవు ప్రాంతంలో బ్రిటిష్‌సేనలు గాల్లిపోలిస్ ద్వీపకల్పాన్ని యావత్తునూ వశపరుచుకున్నాయి.

నిన్న రాత్రి మొత్తమీద, ఆట్టే హడావిడి లేదనే చెప్పాలి. ఈ ఉదయం ఒమోనియస్ చౌకు పరిసరాలలో పోరు ప్రారంభమైంది. బ్రిటిషు సేనలు నిన్న వశపరుచుకున్న బహిరంగ ప్రదేశంనుంచి వెనకడుగువేశాయి. ఆదగ్గరలోని నీమెటరీనుంచి మరతుపాకులూ ఫిరంగులూ పేల్చడం జరిగినందువల్ల వీరు ఈ పని చేయవలసివచ్చింది.

ఈలాస్ సైన్యాలు కిఫిస్సియా ఆవరణలో ప్రవేశించినట్లు తాజావార్తలవల్ల తెలుస్తోంది. ఏథెన్సుకు ఈశాన్యాన కొద్ది మైళ్ల దూరంలోఉంది ఈ కిఫిస్సియా. రాయల్ విమానదళానికిది ప్రధాన కార్యస్థానం ఈ కార్యస్థానాన్ని నిన్న 600 పైచిలుకు ఈలాస్ సైనికులు చుట్టుముట్టారు. వారిని చెదరగొట్టడానికి బ్రిటిషు టాంకులూ, కవచదళాలూ వెళ్లాయి. ఆ ప్రదేశాన్ని రక్షిస్తున్నవారు జాదాపు 600 మంది ఉన్నారు. వీరిలో చాలామంది రాయల్ విమానదళానికి చెందినవారు. జనరల్ స్కోబీ ప్రకటనమట్టి ఏథెన్సుకు పశ్చిమదిక్కున్న బ్రిటిషుబలగం, కొందరు రాజకీయ ఖైదీలను తీసుకుని జయభద్రంగా వెనక్కుతిరిగి వచ్చిందని తెలుస్తోంది. ఏథెన్సుపై ఈలాస్ సైన్యాలు నిన్న దాడి జరిపాయి.

రీజెన్సీని స్థాపించాలన్న విషయమై ఇంకా సంప్రతింపులు జరుగుతున్నాయి. ఈ సూచనపట్ల తన ఆక్షేపణ తెలుపుతూ గ్రీసురాజు పపాన్‌డ్రోకి కబురుచేశాడని ఒక విలేఖరి వ్రాశాడు. ఈ వార్త ఇంకా ధృవపడలేదు.

ఆర్చిబిషప్ డమస్కినాను రీజెంటుగా నియమించడానికి అంగీకరించ వలసిందని పపాన్‌డ్రో గ్రీసురాజుకు తంతి పంపిన మాట నిజం.

మద్రాసు హైకోర్టుకు సెలవలు

చెన్నపురి, డిసెంబరు 20, మద్రాసు హైకోర్టు క్రిస్టమస్ సెలవలకు ఇవాళనుంచీ మూసేశారు - జనవరి రెండో తేదీన మళ్లీ తెరుస్తారు.

గ్రేటా గార్బో అస్తి

పరశురామప్రీతి

స్టాక్‌హోమ్ (కేబిల్): ప్రసిద్ధ సినీనటి గ్రేటా గార్బోకు చెందిన బ్రహ్మాండమైన అడవి అగ్నిదేవునికి అహుతిఅయింది. యుద్ధానికి పూర్వం తన వేసవి సెలవుల గడపేన భవనం గూడా పిడుగుపడి ధ్వంసం అయిపోయింది.

యూరప్ పౌరుల స్వత్వాలు, స్వేచ్ఛలు

సూలోర్ ప్రతిపాదన

లండన్, డిసెంబరు 19: ఇవాళ లార్డ్స్ సభలో విదేశ వ్యవహారాలనుగురించి చర్చిస్తుండగా సర్ సామ్యూల్‌హోర్ స్పెయిన్‌లో తన అయిదేళ్ల బసనుగురించి ప్రస్తావించాడు.

యూరప్‌లోని ఏకీకరణ శక్తులను బలపరచాలనీ, యూరపీయ నాగరకత సాగాలంటే యూరప్ పౌరులకు ప్రాథమిక హక్కులు స్వేచ్ఛలు ప్రసాదించవలెనని ఈయన తీర్మానం పెట్టాడు.

ఎథియోపియా బ్రిటన్ ఒడంబడిక

ఆడిస్ అబాబా, డిసెంబరు 19: బ్రిటిషు ప్రభుత్వమూ ఎథియోపియా ప్రభుత్వమూ ప్రస్తుతం ఓ కొత్త ఖరారునామా చేసుకున్నారు. 1942 లో చేసుకున్న ఖరారునామా స్థానే ఈ ఒడంబడిక యివ్వాళ సంతకం చేసుకున్నారు.

వాల్టేర్‌కు రేడియో స్టేషన్

పదికొత్తకేంద్రాలను స్థాపింప కేంద్రప్రభుత్వనిర్ణయం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 19: కొత్తగ పదిరేడియో కేంద్రాలను స్థాపించుటకై ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయం గావించుకొనిరనియు, పాట్నా, కరాచి, నాగపూరు, అలహాబాదు, పూనా, పూరి, వాల్టేరు, కర్నికోట నగరాలలో ముందుగ స్టేషనులు ఏర్పరచబడుననియు తెలియుచున్నది. ఒక భాషాప్రయుక్త ప్రదేశానికి ఒక రేడియోస్టేషను ఉండవలెనను ఉద్దేశంతో ఈ పై కేంద్రాలను ప్రభుత్వంవారు నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఇందులకను ఖర్చు 25 లక్షలకూడ మంజూరు చేయబడినట్లు తెలియుచున్నది.

పంటలకు కనిష్టధరలు

వ్యవసాయపు పంటల కనిష్టధరల విషయమై సూచనలు గావింప సర్ వి. టి. కృష్ణమాచారిగారి అధ్యక్షతను ఇండియా ప్రభుత్వంవారొక విచారణ సంఘము నేర్పరచిరి.

వెలెన్షియాపతనం

లండను, డిశంబరు 19. లేటేదీనిలో వెలెన్షియా నగరం అమెరికాసేనల వశమైనట్లు నేటిదినం అధికారప్రకటన గావింపబడినది. మిండానోదీవిలో నేలమీద శత్రువులు ఎట్టి ప్రతిఘటన జరుపట లేదనియు మిత్రసేనల ఆక్రమణ పూర్తియైనట్లు పరిగణింప వచ్చుననియు జెనరలు మెకార్థరుగారి ప్రకటన తెలుపుచున్నది.

ఇటలీయుద్ధం

లండను, డిసెంబరు 19: ఇటలీలో 8 వ సేనరంగమందు పేంజాకు వాయవ్యంగాను ఈశాన్యంగాను తీవ్రమగు పోరాటం ప్రారంభమైనది. జర్మనసేనలు పెంజాకు ఈశాన్యతిరుగుదాడులు సలిపిరి. భారతీయ కస్తీపళాలు జోలాన్‌కు 20 మైళ్లు పైగుతిన సినియోనదిని దాటినట్లు వార్తలు వచ్చినవి.

బ్రహ్మాండమైన క్రిస్మస్ ప్రోగ్రాం

21-12-44 నుండి ఆరంభము

సాగర్‌లో

ప్రతిదినం 3 ఆటలు. షో 3, 6-15, షో 9-30 గంటలకు

మహాకవి కాళిదాసు యొక్క

ఉత్తమ కావ్యము

కుమారసంభవం

అతివైభవముగా వెండితెరకు వచ్చుచున్నది.

సాధనబోస్, అరూన్, కమలా ఛటర్జీ

నటించిన

రంజిత్ వారి

సంగీత, నాట్యపూరిత పౌరాణిక చిత్రము.

శంకర్-పార్వతి

సతీదేవి భక్తి నృత్యము, శంకరుని తాండవమును

మీరు మీ బంధుమిత్రులతో వచ్చిచూచి ఆనందించండి.

కీ॥ శే॥ సంగీతవిద్వాన్
శ్రీ చెదలవాడ అచ్చయ్యచౌదరిగారు
వీరు తెనాలితాలూకా పెదపూడి వాస్తవ్యులు. శ్రీ చదలవాడ సుబ్బయ్యగారి దత్తపుత్రులు. తెనాలితాలూకాబోర్డు అధ్యక్షులు శ్రీ చదలవాడ ఉమామహేశ్వరరావుచౌదరిగారి సోదరులు. వీరు 1905సం॥లో జన్మించిరి. ఆంధ్రభాషయం దుత్తీర్ణులై సుప్రసిద్ధ గాయకశిఖామణులగు శ్రీ గేనవకొండ చిన్నయ్యగారివద్ద సంగీతవిద్య నభ్యసించి దానియందు కృతార్థులైరి. తదనంతరమున ద్రవిడదేశమున కేగి సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులగు శ్రీ సేలం దొరసామయ్యగారి వద్దను చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లగారి వద్దను ద్రవిడగానపద్ధతుల నామూలాగ్రముగ గ్రహించి ఆంధ్రదేశమున ముఖ్యస్థానములగు గుంటూరు, బెజవాడ, తెనాలి, బాపట్ల మున్నగు ప్రదేశములలో సంగీత సభలలో తమ పాండితీ ప్రతిభను ప్రకటించి కీర్తిని గడించిరి. వీరు గొప్ప రైతు కుటుంబమునకు జెంది, భూస్వాములై ధనాసక్తులు గాక యశోభిలాషులుగా మాత్రమే తమ జీవితమును గడిపిరి. వీరు గంభీరాకారులై సభలలో ఖండిత పామర సమక్షమున తమ గానమును, రాగభావ సమన్వితముగా, సాంప్రదాయసిద్ధముగా, శృతిలయసమగ్రముగా, నాదమున మేళవించి శ్రోతల నానందాబ్ధిని ముంచెడివారు. మాతాపితృలందును, సోదరులందును భక్తిభావముతో వినయవిధేయతలతో మెలంగెడివారు. వీరి కేడుగురు పుత్రులు ముప్పురు పుత్రికలును గలరు. వీరు పిన్నవయస్సులో 38 సంవత్సరముల ప్రాయములో హృద్రోగ పీడితులై 24-10-44 వ తేదీన వారి స్వగ్రామమగు పెదపూడిలో అకాల మరణమునకు గురియైరి. వీరి మరణమువలన వీరి కుటుంబమే గాక వీరి శ్రేయోభిలాషులగు మాబోటి సోదర సంగీత విద్వాంసులందరు దుఃఖసముద్రమున మునిగిరి. వీరి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని చేకూర్చుగ.

ఇట్లు,
పర్వతనేని వీరయ్యచౌదరి,
కళోపాసకుడు.

కందా రాఘవయ్య,
సంగీత విద్వాన్.

రామినేని వీరయ్య,
సంగీత విద్వాన్.

తెనాలి, 11-12-44

అమ్ముబడును

ఆయిల్ మిల్లు ఎక్సుపెల్లర్సు
వాటిసామానులు, ఫిల్టరక్లాత్ వగైరాలు సరసమైనధరలకు మావద్ద దొరకును.
చుండూరు సీతారామయ్య,
ప్రొప్రయిటరు:
శ్రీ కుసుమ హరనాథ ఇంజనీయరింగు కంపెని, బెజవాడ.

ఎలెక్షన్ నోటీసు

శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము
తిరువల్లిక్కేణి.

శ్రీ పార్థసారథి స్వామి దేవస్థానములో పైవారణ బోర్డు మెంబరుస్థానములు రెండు ఖాళీయైనందున పై ఖాళీస్థానములకు ఇద్దరిని ఎన్నుకొనుటకు 4-2-1945 ఆదివారము ఎలెక్షన్ జరుగును. పైస్థానములకు అపేక్షకులుగా నిలుచువారి యోగ్యతాంశములను వారు ఎట్లు పొందియున్నారని నిరూపించు సదరు అపేక్షకుల సమ్మతిని వ్రాతమూలముగ తెలుపుచును, రిజిష్టర్డు ఓటర్లలో నిద్దఱి చేవ్రాలతో నామినేషనుకాగితములు, 7-1-45 ఆదివారము ఉదయము 8 గంటలు మొదలు 10 గంటలలోను సాయంకాలము 4 గంటలు మొదలు 6 గంటలలోను బోర్డువారివలన ఏర్పఱుపబడిన ఫారములో పై బోర్డాఫీసులో దాఖలు చేయబడవలయును

సూపరింటెండెంటు లోకల్ ఆడిటు, దేవదాయశాఖ.
20-12-44.

E. R. శ్రీరంగాచారి,
సెక్రిటరి.

COFFEE
RAW, ROASTED OR GROUND
Ours for Quality
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

తారణ సం॥ పుష్య శు॥ షష్ఠి
1944 సం॥ డిసంబరు 21 గురువారం
సు॥ మ ప 1-48 శతభిష ప 3 58 వర్జ్యం రా 11-0 మొ 12-30వ
శు॥ సప్తమి డిసంబరు 22 శుక్రవారం
సు॥ ప 11-34 పూర్వా ప 3-27 వర్జ్యం రా 12 23 మొ 1-12 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ పుష్య శు॥ షష్ఠి
గురువారము

ఆంధ్రనాటకకళ

రాయలసీమ కళాపరిషత్సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రావు బహదూరు టి. రాఘవాచారి గారు నాటక కళను గురించి జిజ్ఞాసను పురికొల్పే ఉపన్యాసం చేశారు. ఆంధ్రనాటక కళాభివృద్ధికై శ్రీ ఆచార్యులవారు చాలాకాలం కృషి చేశారు. అట్టి వారికి వర్తమానాంధ్రనాటక రంగ పరిస్థితి వాస్తవమైన మనోవ్యాకులత జనింప చేయడంలో ఆశ్చర్యం లేదు. నాటక మొకప్పుడు రాజుల నాశ్రయించింది. ఆరోజులు గతించినవి. పరిస్థితులు మారినవి. రుచులు భేదించినవి. సంఘంయొక్క ప్రాపులేంది కళలీనాడు వర్ధిల్లటం దుర్లభం. జనసామాన్యానికి విజ్ఞానాన్నీ, ఆనందాన్ని సమకూర్చటం నాటకకళయొక్క పరమావధి అనేందుకు సందేహం లేదు. సమున్నతమైన ఈ లక్ష్యంతో కవులు నాటకాలు వ్రాయడం లేదు. ప్రయోక్తలు ప్రదర్శించటం లేదు. నటులు ఆడటం లేదు. కడచిన రెండు దశాబ్దులలో ఆంధ్రనాటకరంగం మరీ అధోగతిపాలైంది. సమాజాలు అంతరించినవి. కిరాయి నాటకాలు ప్రబలినవి. కాలానుకూలమైన సంస్కరణ లోపించింది. మొత్తం మీద నాటక కళ కాంతిహీనమై జీవరహితమై, సంస్కారులకు వెగటై, నామమాత్రావశిష్టంగా జీవిస్తూవుంది. నాటకకళాభిమానులకు ప్రకృతావస్థ ఆందోళనాకారణ మవటం సహజమే కదా.

ప్రస్తుత స్థితిలో మన నాటక కళ ఉద్ధరించబడాలంటే రెండే మార్గాలు కనుపిస్తున్నవి. ప్రభుత్వమూ, పురపాలక సంఘాలూ, విశ్వవిద్యాలయాలూ ఈ కళయొక్క పురోభివృద్ధికి తోడ్పడాలి. అనుభవమూ, కళాభిమానమూ కలిగిన కార్యనిపుణులు త్యాగబుద్ధితో కళను సేవించటానికి ఉద్యుక్తులు కావాలి. విదేశ పర్యటన ముగించి వచ్చింతరవాత నాట్యకళా ప్రపూర్ణులు ఆంధ్రప్రజాహృదయంలో గొప్ప ఆశను రేకెత్తించారు. అమూల్యమైన వీరి నాయకత్వంకింద కళోత్సాహులైన యువతీ యువకులతో కనీసం ఒక్క ఆదర్శ నాట్యసంఘమైనా బయలుదేరుతుందని దేశం ఎదురుచూచింది. కాని, ఆ ఆశయం ఇంతవరకూ ఫలించకపోవటం సంతాపకరం. పల్లెటూరి ప్రజకు ఉపకరించేట్టు ప్రత్యేక నాటకాలు వ్రాయించి ఊరూరా ఉచిత ప్రదర్శనాలు ఏర్పాటు చేసి జనసామాన్యాన్ని ప్రబోధించవలెనని శ్రీ రాఘవాచారిగారు పిల్లలించిన ఆశయం శ్లాఘనీయమైనది. తదేకదీక్షతో ఇరాముందు వీరిపనికి పూనుకుంటారని ఆశిస్తున్నాము.

ప్రయోగయోగ్యమైన నాటకమొక్కటి కూడా తెలుగులో ఇంతవరకు రాలేదని శ్రీ రాఘవాచారిగారు వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవించనివారుండరు. ఈ వుద్దేశంతోనే నాటక కళాపరిషత్తువారు ఉత్తమ నాటక రచనకుగాను పుస్తకాటు బడుతున్నారు. (ఈ ప్రయత్నంలో ఇమిడివుండే సాధక బాధకాలను లోగడ చర్చించి వున్నాము.) ప్రతిభావంతము లైన స్వతంత్ర రచనలు వెంటనే వెలువడకపోయినప్పటికీ, అనువాదాలూ, అనుసరణలతో నైనా ముందు పని ప్రారంభించాలి.

కీ॥ శే॥ ధర్మవరం కృష్ణమాచార్యులవారికి పూర్వం తెలుగులో కొందరు వచన నాటకాలు ఆడి వున్నప్పటికి, ఆధునికాంధ్ర నాటకానికి శ్రీ కృష్ణమాచార్యులు గారు చేసిన సేవ అమోఘం. ఆంధ్ర నాటక పితామహుడిరుదం వారియందు సార్థకమైంది. రాయలవారికాలం మొదలు ధర్మవరం కృష్ణమాచార్యులు గారి వరకు తెలుగులో నాటకాలే రచించబడలేదని శ్రీ రాఘవాచార్యులుగారు తెల్పిన మాట నిర్వివాదం కాదు. ప్రబంధయుగంలో తెలుగు దేశంలో నాటకాలుండినట్టు గ్రంథస్థమైన ఆధారాలు లేకపోలేదు. ప్రబంధయుగం తరువాత తెలుగులో రచించబడిన నాటకాలకూ ఆధునికనాటకాలకు పోలిక లేకపోవచ్చును, గాని నాటకమే లేదనటానికి వీల్లేదు.

నేటి సినిమా చిత్రాల తాలూకు లోపాలు సంస్కరించబడవలెనని శ్రీ రాఘవాచారిగారి వుద్దేశం గాని సినిమా కళే పనికి రాదని వారి అభిప్రాయం కానేరదు. నాటక, సినిమా కళలు రెండూ స్వతంత్రంగానూ, ప్రత్యేకంగానూ పరిపుష్టినొంది ప్రజకు విజ్ఞానాన్నీ, వికాసాన్నీ సమకూర్చటానికి అవకాశం లేకపోలేదు.

శాంతిసమావేశం: భారతప్రతినిధ్యం

బానిసదేశంగా పాల్గొనడం ఘోరమని మోడీ అభిప్రాయం

బొంబాయి, డిసెంబరు 19: "కొలమేనకు వ్యతిరేకంగా వున్నది. రాజకీయ సమస్యను పరిష్కరించడంలో మరికొంత ఆలస్యం జరిగినట్లయితే, భారతదేశానికేమీ నికే ఎంతోహాని జరగవచ్చు." అని సర్ హోమీ మోడీ భారతదేశ ఉద్యోగ దాతల 12 వ సమావేశంలో అధ్యక్షోపన్యాసం యిస్తూ తెలియజేశాడు. మానవకోటి భవిష్యత్తును తేల్చడానికి ప్రపంచ రాజకీయ వేత్తలు ఒకటి, రెండు సంవత్సరాలలో సమావేశం కావచ్చునని, ఆసమావేశంలో భారతదేశం బానిసదేశంగా పాల్గొనడం కంటే ఘోరమైన విషయం వేరే వుండదని చెబుతూ మోడీగారు ఇలా తెలియజేశారు.

"మన అసమర్థతవల్లా, స్వార్థంవల్లా అసఖ్యతను పెంచి దేశానికి స్వతంత్రం లభ్యం కాకుండా చేసినవారిక మన భావి సంతతులవారు ఏమాత్రం హర్షించలేరు. బ్రిటిషు వారంటే నమ్మకం వుంటే భారతదేశ వ్యాధి నివారణవుతుందని ఇటీవల ప్రాయి అన్నాడు. వైట్‌హాల్‌కు రక్తపుష్టి లేదనీ దాన్ని సవరించాలనీ నేను అంటున్నాను. పునర్నిర్మాణ సమస్య ఇన్ఫ్లూయెంజా వ్యాధి మాదిరి పట్టుకున్నదని పారిశ్రామిక వేత్తలు 10,000 కోట్ల ప్రణాళిక సూచించిం తర్వాత చాలామంది పునర్నిర్మాణ ప్లానులను ప్రకటించారు.

ప్రజల ఆర్థికవిధానంపై పూర్తిగా ప్రభుత్వ కంట్రోలు వుండితీరాలనే వాదన నాకు నచ్చదు. రాజకీయ స్వాతంత్ర్యం లేనిదే ఆర్థిక ఆర్థిక విధానాన్ని అమలు పరచలేము. భావప్రసారంలో స్వేచ్ఛా వ్యాపారానికి స్థానం లేక, కొంతవరకు ప్రభుత్వ కంట్రోలు తప్పనిసరి కావచ్చు"

ప్రభుత్వకంట్రోల్ ఉత్పత్తులపై ఆర్థిక రిస్తు స్వలాభాలను ఆర్జిస్తూ దీనప్రజలను నానాబాధలు పెడుతున్నవారి చర్యలను మోడీగారు ఖండించారు. తారధ్‌బోర్డు స్థాపన జరుగుతుందని డెవలెప్‌మెంట్ సభ్యుడు డళాల్‌గారు చేసిన ప్రకటనను మోడీగారు హర్షించారు.

పోలండ్ పొలిమేరలు

అమెరికా పోకడ

వాషింగ్టన్, డిశంబరు 18: కొన్ని నియమాలకి లోబడి పోలండు సరిహద్దులు మార్చవలకు అమెరికా ఒప్పుకుంటుందని రాజ్యాంగకార్యదర్శి ఎడ్వర్డ్ స్టెట్టినియస్, పత్రికా సమ్మేళనంలో తెలిపాడు

పోలండు దేశానికి ముందుముందు సరిహద్దు లేర్పడే విషయంలో ప్రపక్తి ఉన్న సంయుక్తరాష్ట్రులవారు అన్యోన్యం సమాధానపడినట్లయితే అమెరికా ప్రభుత్వం అభ్యంతర పెట్టదు. ఇట్టి ఒడంబడిక యుద్ధ నిర్వాహానికి ఉపకరించగలదు అని స్టెట్టినియస్ చెప్పాడు.

అట్టి ఖరారు నామాను బట్టి జాతీయ కణాలను మరోచోటికి మార్చటం పోలిష్ రాజ్యానికి మంచిదేనని పోలిషు ప్రజలూ ప్రభుత్వమూ నిర్ణయించుకొనేట్లయితే ఇతర ప్రభుత్వాలతో కలిసి అమెరికాకూడా వీలైనంతవరకు బదిలీలు చేయటానికి సాయపడుతుంది. నిర్ధారణగా సరిహద్దుల తేల్చి మాట ఇచ్చే అవకాశతీ అమెరికాకిలేదు. లోకరక్షక సభ స్థాపించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఇతర రాజ్యాలతో కలిసి అమెరికా అసంధ్యద్వారా సాధారణ రక్షణకు భారపడుతుంది.

బలవంతమైనట్టిదియు, సంపూర్ణ స్వాతంత్ర్యంగల రాజ్యంగ పోలాండు ఏర్పడవలెనని అమెరికా ప్రభుత్వమువారి ఉద్దేశమనియు యుద్ధము ముగియువరకు సరిహద్దుల విషయమై వివాదాలపై చర్చ వాయిదా వేయవలయునని మొదటినుండి అమెరికా ప్రభుత్వంవారు అభిప్రాయం ప్రకటించుచుండిరనియు స్టెటినియస్ గారు తన ప్రకటనలో తెలిపిరి.

శత్రుపురోగమనం

1 వ పేజీ తరువాయి

ఫీల్డుమార్షల్ ఫాన్‌రుండ్‌స్టెడ్ యుద్ధాన్ని మున్నుముట్టి సాగించే సంకల్పంతో పోరాడుతున్నట్లు కనిపిస్తున్నదని రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతం రుండ్‌స్టెడ్ సేనలు రెండుచోట్ల చొచ్చుకు వస్తున్నవి. వీటిలో ఒకటి దక్షిణ బెల్జియంలో మార్నెమ్‌డీకి దక్షిణంగాను రెండోది ఈస్టానాన్‌కి 30 మైళ్లు దక్షిణంగా ఉత్తర లక్జెంబర్గులో బాస్టోనీ దిశగా సాగుతున్నవి.

ఈ రెండు ప్రాంతాలమధ్యవున్న అమెరికన్ ప్రథమసైన్యాన్ని తరిమివేయాలన్న దే రుండ్‌స్టెడ్ సేనల సత్వరలక్ష్యంగా కనిపిస్తున్నది. ముందుకు దూసుకుపోతున్న ఈనసేనల అగ్రభాగాలను, రెండిటినీ కలిపి మిత్రశ్రేణిలో 30 మైళ్లు పొడవుగల పెద్ద గండి కొట్టడానికి రుండ్‌స్టెడ్ తర్వాతి ప్రయత్నించవచ్చు. ఈమిత్రశ్రేణిఆకెన్ మొదలు సార్‌నది ఒడ్డువరకు విస్తరించి వున్నది.

కొలాన్ మండలానికి పరఫరాకేంద్రమూ, యుద్ధసామగ్రిభరణకు అనువైన ఆశ్రయమూ అయిన లీజ్ పట్టణాన్ని పట్టుకోవడం రుండ్‌స్టెడ్ లక్ష్యంలో ఒకటి.

జర్మన్ సేనానులలో రుండ్‌స్టెడ్ ఘటికుడు. ఆతడు ఇష్టపడిన లీజ్‌పై ముట్టడికి పూనుకోక పోవచ్చు అథవా, పూనుకుంటే బలీయమైన మిత్రరక్షణలను ఎదుర్కొనవలసి వస్తుంది. తాత్కాలికంగా సైనా లీజ్ పట్టణాన్ని జనరల్ ఐసన్‌హోవర్ వదలి వేయడానికి వీల్లేదు. ఐతే ముఖాముఖి ముట్టడి సాగించి జర్మన్ విజృంభణను అరికట్టటం సాధ్యంకాదు. జర్మనులపై ఎదురుతిరిగి మెగవుయుద్ధం సాగించడానికి జనరల్ ఐసెన్‌హోవర్‌కు ఇంకా ఎంత వ్యవధి పడుతుందన్నదే ప్రశ్న. ఏది ఎలాగైనప్పటికీ శత్రు లక్ష్యాలు సిద్ధించక పోయినట్లయితే, ఇదివరలో నార్మండీలో తప్పిన ఘోరప్రమాదాన్ని ఫాన్‌రుండ్‌స్టెడ్ ఇప్పుడు ఎదుర్కొనవలసి వుంటుంది.

దీని అర్థమేమిటి?

జర్మనులు పెద్దపెట్టున మిత్రశ్రేణిలోకి తోసుకు వస్తున్నది కదా? దీని అర్థమేమై వుంటుందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి జాన్ విల్‌హెల్మ్ ప్రశ్నించి ఇలా వివరిస్తున్నాడు తలవని తలంపుగా తారసిల్లిన జర్మన్ సేనలు తాత్కాలికంగానే అయినప్పటికీ ప్రయోజనాన్ని సాధించినవి. రైన్‌నదికి పశ్చిమంగా ఏపాంజెర్ దళాలను ప్రతిఘటించాలని ఐసెన్‌హోవర్ కొన్ని వారాలక్రితం అనుకున్నాడో అవే ఇప్పుడు ఇక్కడ బెల్జియంలో చేరి ప్రతిఘటిస్తున్నవి. దీని అర్థం ఒక్కటే చెప్పాలంటే ఇప్పుడు బెల్జియంలో జరుగుతున్న యుద్ధమే వాస్తవంగా జర్మనీకోసం జరిగే యుద్ధంగా మారిపోతుందన్నమాట. మిత్రబలాలు పెద్దయెత్తున అడ్డుపడేవరకు జర్మనులు ముందుకువచ్చి, అడ్డుపడగానే ఆగిపోతారు.

జర్మనీ లక్జెంబర్గుల సరిహద్దులోవున్న ట్రీర్ పట్టణంపై రాయల్ విమానాలు ఈ మధ్యాహ్నం తీవ్రమైనదాడి జరిపినవి.

పేషూలు చాలా కీందుగానూ పోగామంచు దట్టంగాను వున్నందున మిత్రసేనలకు యుద్ధరంగం బాగా కనబడ చడంలేదు. జర్మనులు ప్రథమసైన్యరంగంలో బాగా ముందుకు చొచ్చుకువస్తున్నారు. అమెరికన్ కృతీయ సప్తమ సైన్యరంగాలలోకూడా జర్మన్ ప్రతిఘటన ఎక్కువైంది.

అపార శత్రుబలాలు

జర్మనులు బెల్జియంలో కవచదళాలను, వాహనాలను బ్రహ్మాండమైన పరిమితిలో ప్రయోగిస్తున్నారనడానికి అమెరికన్ నాశనంచేస్తున్న శత్రువాహనాల, విమానాల సంఖ్య నిదర్శనం. 149 శత్రువిమానాలు ధ్వంసమైనవి. ఇంకా 75 దెబ్బతిన్నవి. 1100 వాహనాలు, రైలు కార్లు 137 కవచ వాహనాలుకూడా నాశనమైనవి.

లక్సెంబర్గుకు పశ్చిమంగావున్న జర్మన్ సేనలు రూర్‌నది తూర్పు ఒడ్డుకు తిరోగమించినవని జర్మన్ ప్రకటన.

లాకాలేజి బెజవాడ లేక గుంటూరులో నుండాలి

గుంటూరులోని రాయలసీమ విద్యార్థుల తీర్మానం

గుంటూరు, డిసెంబరు 20: నిన్నటి దినం గుంటూరులోని రాయలసీమ హాస్టలు విద్యార్థులు శ్రీ పరిగి హనుమంతరావుగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు స్థాపింపనున్న లాకాలేజి రాజమహేంద్రవరంలోగాక, బెజవాడ లేక గుంటూరు నగరాలలో స్థాపింపబడవలెననియు అట్లుచేసినచో రాయలసీమ విద్యార్థులకు సౌకర్యంగా వుండుననియు ఒక తీర్మానం గావించిరి.

ఈ విషయమై తగుచర్య తీసికొనవలెనని ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు సభ్యులు శ్రీ కట్లూరి సుబ్బరావుగారిని కోరుచు మరొక తీర్మానంగావింపబడెను.

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసు అసెంబ్లీ

మద్రాసు, డిసంబరు, 2

నిన్న సాయంకాలము 5 గంటలకు మద్రాసు మహాజనసభ హాలులో మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులను శ్రీ పట్టీలుగారు కలసికొని నగరంలో జరుగవలసిన నిర్మాణ కార్యక్రమంగురించి చర్చించిరి.

అటుపిమ్మట జరిగిన అసెంబ్లీ కార్యవర్గ సమావేశంలో చేరిలోనివారికి వైద్యసహాయ మొసగుటకై ఒక వైద్యశాలను స్థాపించుటకు తీర్మానించబడెను. ఇందులకు ఖర్చుల నిచ్చుటకు అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ గుంటూరు నరసింహారావుగారు అంగీకరించిరి. ఒక కేంద్రస్థానమున కార్యాలయ మేర్పరుప తీర్మానింపబడెను.

మద్రాసు కార్పొరేషను

ఎఫ్. ఎం. జోషిగారికి సన్మానం ఏర్పాటు

మదరాసు, డిసెంబరు 20: ఎఫ్. ఎం. జోషిగారు, అ. భా. ట్రేడుయూనియను కాంగ్రెసు అధ్యక్షులును, ఆనందలాలు పాడారు కలకత్తా మేయరును యీవూరు వచ్చునపుడు సన్మానపత్రమొసంగుటకు నిన్నసాయంకాలం కార్పొరేషను సంఘ సభయందు తీర్మానించిరి. వి. చక్రయ్య చెట్టిగారు జోషిగారు జీవితమంత కార్మిక సేవకే వినియోగించిరి కనుక వారిని సన్మానించుటకు రూ 200 ఖర్చుచేయాలని ప్రతిపాదించిరి.

డా॥ అంబేద్కరుగారికి సన్మానింపప్రతిపాదించినపుడు కాంగ్రెసు మునిసిపలు పార్టీవారు ప్రతికూలంగా నుండికాన, యీ తీర్మానానికి తాను ప్రతికూలుడనని కె. మురుగేశముగారనిరి. ప్రభుత్వోద్యోగులను సన్మానించుటకు తమ పార్టీ సర్వదా ప్రతికూలమేనని టి. చంగల్వరాయనుగారనిరి. ఎం. ఎస్. రాయిని సన్మానించుటకుగూడ కాంగ్రెసుపార్టీ నాయకుడంగీకరించలేదని దామోదరం నాయుడుగారనిరి. తీర్మానం ఓటునకుపెట్టగ అంగీకరించబడెను.

రిసెప్షన్ ఆఫీసరు

రిసెప్షన్ ఆఫీసరు నియామకంగూర్చి చర్చజరిగెను. కార్పొరేషనువారు టి. సౌందరరాజపిళ్ళగారిని ప్రభుత్వంవారంగీకరించలేదు కావున టి. ఎస్. అవుసియప్ప పిళ్లగారిని నియమించాలని ఏ. ఆర్. వి. ఆచారిగారు ప్రతిపాదింప ఎఫ్. గోపాలమీననుగారు బలపరచిరి.

చిత్తూరు ప్రెజిడెన్సీ కిట్టీకలక్టరుని నియమించాలని టి. సుందరరావునాయుడుగారు ప్రతిపాదించిరి.

ఈ విషయం ప్రత్యేకంగా ఒక కమిటీ రహస్యంగా చర్చించాలని, ప్రభుత్వంవారు కాన్సులు తీర్మానం నిరాకరించడం బాగు లేదనియు ది. బ., గోపతి నారాయణస్వామి చెట్టిగారనిరి.

చివరకు అవుడప్ప పిళ్లెగారికి 18 చిత్తూరు ప్రెజిడెన్సీ డిప్టి కలక్టరుకు 5 ఓట్లు వచ్చుటచే, పిళ్లెగారినే నియమించాలని తీర్మానించబడెను.

ప్రాథమిక విద్యాబడ్జటుపై చర్చ వాయిదా వేయబడింది.

భీమవరం కాలేజీ స్థాపన ఏర్పాట్లు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వాగ్దానం

భీమవరం, డిసెంబరు 19:

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్నటి దినం భీమవరంలో నిర్మింపబోయే కాలేజీకి సంపాదింపబడిన స్థలములను చూచుటకు, కాలేజీ కమిటీవారితో యితర విషయములు చర్చించుటకు వచ్చారు. శ్రీ దంతులూరి నారాయణరాజుగారు రెడ్డిగారిని ఆహ్వానించి ఆతిథ్య మొసంగారు.

నిన్నటి ఉదయం కాలేజీకి సంపాదించిన స్థలముల దిలకించిరి. విశాలమగు మామిడితోటలు చూచిరి.

5-30 గంటలకు కాలేజీ కమిటీవారి ఆధ్వర్యాన వర్తకసంఘ భవనములో యింటర్మీడియట్ బ్యాంపు ఏజంటు శ్రీ కూర్తా సాంబశివరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడెను పురప్రముఖులు, తాలూకా ప్రజలు చాలామంది విచ్చేశారు. జిల్లా బోర్డు ప్రెసిడెంటు శ్రీ గంధి వెంకట రెడ్డిగారు, రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ పాటంశెట్టి సరుమూర్తిగారు ప్రత్యేకం విచ్చేశారు.

భీమవరం పంచాయితీ బోర్డువారు, న్యాయవాద సంఘమువారు వర్తకసంఘంవారు, విద్యార్థి సంఘంవారు, మరి యితర సంఘాలవారనేకులు రెడ్డిగారికి స్వాగతపత్రముల నొసంగారు. కాలేజీకమిటీ నేటివరకు చేసిన పనియంతయు విపులపరుస్తూ శ్రీ మల్లవరపు వెంకట కృష్ణారావుగారు, శ్రీ రాయసం వెంకట్రామయ్యగారు, శ్రీ గుమ్మం వెంకన్ననాయుడుగారు, శ్రీ దంతులూరి నారాయణరాజుగారు ఉపన్యసించి శ్రీ గోపాలరెడ్డిగారి వారికృషి సఫలమగుటకు చేయూతనొసంగవలసినదిగా కోరారు. సభలో మిషన్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ మోజసుగారు కాలేజీకి తమవల్ల జరుగుసాయమత్తు సహాయం చేస్తామని వాగ్దానం చేస్తూ, జూలైనెలలో కాలేజీ ఏర్పాటు జరుగుచో తమ హైస్కూలులో కొంతభాగము తాత్కాలికోపయోగము చేసుకోవచ్చునని కూడా వాగ్దానము చేశారు. పురప్రముఖులగు శ్రీ గన్నాబత్తుల రంగారావు యిదివరలో తాము యిచ్చిన భూమివిరాళము, 10 యకరములభూమి కాకుండా సుమారు 50 వేల రూ॥ తమ బదులుచే యిప్పించెద మని చెప్పారు.

శ్రీ మల్లవరపు కృష్ణారావుగారు మాట్లాడుచు భీమవరంలో పెట్టబోయేకళాశాలలో అగ్రికల్చర్, కెమిస్ట్రీ, సైన్సు తరగతుల నేర్పాటుచేయుటకు కాలేజీ కమిటీవారు నిశ్చయించినట్లు తెల్పారు.

పిమ్మట శ్రీ పాలకోడేటి సరుమూర్తిగారు ఉపన్యసిస్తూ, స్థాపింపబోయే కళాశాల ప్రత్యేకంగా జీవనోపాధికీ, జాతీయ పురోభివృద్ధికీ అవసరమైన వృత్తివిద్యలకు స్థానము కల్పించి ప్రత్యేకంగా టెక్నికలు విద్యాలయంగా చేయవలసిందని హెచ్చరించారు.

శ్రీ రెడ్డిగారి ప్రసంగం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సన్మాన పత్రములకు సమాధానమిస్తూ పశ్చిమగోదావరిజిల్లా ఆదుర్లో భీమవరం జాతీయోద్యమంలో గత 20 సంవత్సరములలో చూపిన దేశాభిమానాన్ని జ్ఞాపకంచేస్తూ భీమవరం చాలా అగ్రస్థానము వహించిందని ఇంతే కాకుండా అన్ని ఉద్యమాల్లోనన్నూ ప్రత్యేకత సంపాదించినదని చెప్పుతూ, కాలేజీవిషయంలోకూడా భీమవరంతాలూకాప్రజలు చూపిస్తున్నఉత్సాహం ద్విగుణీకృతంగా క్రియారూపంలో చూపించవలసినదనీ, తాము కాలేజీకి కావలసిన 6 లక్షలు త్వరలో చేర్చివట్టయితే, అన్నివిధాలతో డ్పడతామని, యూనివర్సిటీవారుకాని, మరెవ్వరుకాని ఇట్టిఅభ్యర్థనము పెట్టరని, వ్యవసాయ కళాశాల విషయం చర్చకు వచ్చినప్పుడు భీమవరం పేరు సూచనకు వచ్చిందని చెప్పారు. అందుచేత పశ్చిమగోదావరిలో రెండు కాలేజీలకు ప్రయత్నిస్తూన్నా, రెండూకూడా స్థాపించుటకు తగిన అవకాశములున్నవని, ఒకరికొకరు అడ్డుగానుండరని తెలిపారు. తమఅసుభరముకుదాటించుతూ, మిక్కిలి చిన్నదైనా కెవరాల్లో ఆదర్శనీయమైనదని, అక్కడ అనేక కళాశాలలు స్కూళ్లుగలవని అంతకంటే చిన్నదికాని పశ్చిమగోదావరి జిల్లాలో రెండు కాలేజీలుంటాయంటే ఆశ్చర్యముకాదని, యింకా ఎక్కువ కళాశాలలు నూర్లు స్థాపించాలనిన అవసరమున్నదనీ జాతీయ పురోభివృద్ధికి తప విధానముల నవలంభించి వృత్తి కళాశాలకు ప్రయత్నించేని విజయాలు కావలసిందని ఆశిస్తూ తాము అన్ని విధముల సహాయము చేస్తామన్నారు.

అధ్యక్షులు శ్రీ కూర్మా సాంబశివరావుగారు కొన్ని సూచనలిస్తూ, వార్‌బాండ్సు మొదలగు గవర్నమెంటు పత్రాలు కాలేజీ కమిటీకి టాన్సఫరుచేస్తే ప్రజకు మిక్కిలి సుఖముగా నుండునని ఆవిధంగా అధికంగా నిధి సమకూర్చవచ్చునని సలహా నిచ్చారు.

కాలేజీ కమిటీవారి అభినందనాతో సభ ముగిసింది.

నిడమలూరు దొమ్మికేసు

హైకోర్టులో ముద్దాయిలందరి విడుదల

చెన్నపురి, డిసెంబరు 20: నిడమలూరు దొమ్మికేసులో న్యాయమూర్తి న్యాయస్థాన్యయ్యరుగారలు తీర్పునిస్తూ ముద్దాయిలు నేరం చేశారనే ఋజువు లేనందున ముద్దాయిలందరినీ విడుదల పుచ్చారు. గుంటూరు సెషన్సుజడ్జి 5, 6 ముద్దాయిలు కాసుమాను సుబ్బయ్య, కాసుమాను సుబ్బాయమములకు విధించిన ద్వీపాంతరవాస్యాన్యాయమూర్తులు రద్దుచేశారు. ఇతర ముద్దాయిల శిక్షకూడా రద్దుచేశారు. ఈ కేసు విచారాలు లోగడ ప్రచురించాము. పిటిషనరుతరపున శ్రీ టి రామప్రసాదరావు, శ్రీ పి. చంద్రారెడ్డిగారలు వాదించారు.

ఆంధ్రపత్రికా సంపాదకుల సంఘం కార్యవర్గం

రాజమహేంద్రవరం, డిసెంబరు 20: ఆంధ్రపత్రికల సంపాదకుల సంఘం కార్యవర్గ సమావేశం ఈ నెల 24 వ తేది ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసులో ఆంధ్రపత్రికా కార్యాలయమున జరుగుననియు, ఆంధ్రదేశంలోని అన్ని పత్రికల సంపాదకులు హాజరు కావలయునని కోరుచు ఈ సంఘపు కార్యదర్శి చిలమకూరి సత్యనారాయణాచార్యులు గారు వ్రాయుచున్నారు.

కర్నూలులో సభలు ఉత్సవములు నిషేధము

కర్నూలు, డిసెంబరు 19: మొహరం సందర్భమున ఎట్టి అల్లరులు జరుగకుండుటకై కర్నూలు నగరంలో ఈ నెల 17 మొదలు 26 వరకు పర్మిటు లేకుండ సభలు, గాని ఊరేగింపులు గాని జరుపకూడదనియు వీధులలో ఎవ్వరు వేషాలువేసికొని తిరుగరాదనియు డిప్యూటి పోలీసు సూపరింటెండెంటుగారు తీర్తరువులు ప్రకటించిరి.

మరో రహస్యాయుధం

నాజీలు పశ్చిమరంగంలో ప్రయోగించుట

స్టీవ్‌లాండ్ (ఓహియో), డిసెంబరు 19: జర్మన్లు పశ్చిమరంగంలో మరొకక్రొత్త రకం రహస్యాయుధాన్ని ఉపయోగిస్తున్నారట. ఇది 2 కంటె కొంచెంచిన్నదిగా ఉండిట. దీనికి రెక్కలులేవట. శబ్దకన్నా వేగంగా ప్రయాణిస్తుందట. ఈ విషయాన్ని అమెరికా సైనిక శాఖోద్యో

పల్లె పట్టువాలను కలుపు సాధనము



హింద్ సైకిళ్లన్నిటికి రన్లర్ రోడ్‌స్టర్ టైర్లు, ట్యూబులు అమర్చబడి శ్రేష్ఠమైన పేరు పేరు భాగములచే తయారు చేయబడినవి.

హింద్ సైకిల్స్

250, వర్లీ, బొంబాయి.

మేనేజింగ్ ఏజంట్లు:

బిర్లా బ్రదర్స్, లి॥,

HIND CYCLES LIMITED BOMBAY

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ యేజంట్లు: దిలక్సు ట్రేడింగ్ కంపెనీ, 11. బ్రాడ్వే. మదరాసు. 44. అల్లిమలైపేటి. తిరుచునాపల్లి. (హెడ్డాఫీసు.)

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"బిలవైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు మంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా మిగనగలాడునట్లు చేయును. ఇది 10 రంగులకు పైగా దాన్ర్లకే తాడిబడి విఫలమైయుండి నది. రంగువేయడం మాని నియ్యండి. నేటినుండే బిలవైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు

గనోక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. అన్ని నుందుల పాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

శ్రీ హార్కు డెమండ్ వర్క్స్

బన్నీస్ వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యిన్ వెంటర్స్:

చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి.

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా

మొత్తం ఆస్తులు ,, 2-1/2 ,,

జీవిత ఫండ్ ,, 2-1/3 ,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌పాన్షన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. శేషగిరి, ఎం. ఏ., బ్రాంచి మేనేజరు :

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు ?

దగ్గు, ఉబ్బసము, క్షయ, క్లీర్ధవాతంతో బాధపడిన వేనకు వేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సరాలములో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. అలసట్టు కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే. పి. కునారా కరూన్ బరీదు పౌ॥ 1-కి రు 4/-లు. ప్యాకింగ్ పోస్టేజీచేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. కాబలు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాచారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)

CHALAKUDY A. O. & P. O. COCHIN STATE

సెంట్రల్ గవర్నమెంటువారి అనుమతిపొందినది

అమ్మకమునకు జారీచేయబడిన షేర్లు - 5 లక్షలు. షేరు 1-కి రు 25/-ల చొ॥న 20,000 సాధారణ షేర్లుగా జారీచేయబడినవి. దరఖాస్తుతో షేరు 1-కి రు 3/-ల వంతున యున్నూ, అలాటుమెంటు పిదప షేరు 1-కి రు 2/-ల వంతునయున్నూ చెల్లించవలెను. మిగతా సొమ్ము వాలుగదఫాలుగా దఫాకు రు 5/-ల వంతున కోరినపుడు చెల్లించవలెను.

డార్జిలింగ్ బ్యాంకు లిమిటెడ్.

(స్థాపితము : 1931)

హెడ్డాఫీసు : భవానిపూర్, కలకత్తా.

పూర్తివివరములకు హెడ్డాఫీసుకుగాని మా బ్రాంచీలలో దేనికైనగాని వ్రాయగోరెదము.

కలకత్తా	బెంగాల్	జంషెడ్‌పూరు	ఆస్సాం
దర్‌హాసి స్క్వేర్	గోపాల్ గంజ్	జగ్ సలాయ్	గౌహతి
సీల్దా	జల్‌పాయిగురి	షకచి	తేజ్‌పూర్
బుర్రాబజార్	డార్జిలింగ్	పట్రాసగిర్	చరాలి (దరాంగ్)
బల్లిగంజ్	బంహరా		సిల్‌హెట్
శ్యాం బజార్	మిర్నపూర్		
లోహాలా	అసన్‌సోల్	ఒరిస్సా	యు. పి.
హౌరా		పూరి	బెనారెస్
	బీహార్	కటక్-మంగళ్‌బాగ్	జౌన్‌పూర్
బెంగాల్	పాట్నా	కటక్-చౌదురి బజార్	
ఢక్కా (నవాబ్‌పూర్)	భగల్పూర్	బరహంపురం(గంజాం)	సి. పి.
నారాయణ గంజ్	రాంచి	సంబల్‌పూర్	
నిటెయి గంజ్	పురులియా		నాగపూర్
మీర్కా డిం(ఢక్కా)	డాల్టియా	పట్నాలోడ్	
ఇచ్చాపుర (ఢక్కా)	ధన్‌బాద్	అంగుల్	
పరిద్‌పూర్	హజారిబాగ్		

Tele. "Rainbow", Cal.

Phone P. K. 2691.

తరవబడు క్రొత్త బ్రాంచీలు
గయా. అలహాబాద్, ఆగ్రా.
కాన్పూరు. సయాల్‌కోట్.
లక్నో. ఢిల్లీ. బొంబాయి.

బి. ముఖర్జీ,
మేనేజింగు డైరెక్టర్.

(భారతదేశ రక్షణ 94-వ నిబంధన ప్రకారము, యీకను పేర్లు జారీ చేయుటకు సెంట్రల్ గవర్నమెంటువారి అనుమతిపొందవలసినది. అనుమతి నిచ్చుటలో, ఆ సీ్కములయొక్క ఆర్థిక పుష్టతను గురించి గాని, యిచ్చిన స్టేటుమెంటులయొక్కయు, పెట్టడించిన అభిప్రాయములయొక్కయు యథార్థతను గురించి గాని, యిండియా గవర్నమెంటువారు యెట్టి బాధ్యతయు వహించుట లేదని స్పష్టముగా తెలిసికొనవలెను.)

భీమవరంతాలూకా చతుర్థ సహకార మహాసభ

తాలూకా కోఆపరేటివ్ యూనియన్ వారి ఆధ్వర్యమున భీమవరం తాలూకా చతుర్థ సహకార మహాసభ భీమవరంలో వరదరాజ సంఘమువారి భవనమందు నిన్న జరిగినది. దేశభక్తులు సహకారవేత్తలు శ్రీ నంబింగారి దేవర సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

14 శేదీ ఉదయం బ్రహ్మాండమైన సహకార పతాకోత్సవము జరిగింది. శ్రీధూపతి రాజు రామమూర్తి రాజుగారిచే (జాతీయ వాదులు పాట ఋణములు నిర్మూలనసంఘ కార్యదర్శి) సహకార పతాకం ప్రతిష్ఠ-పబడింది సభలకు తాలూకాలోని సహకార అభిమానులు, ఇతరప్రజలు చాలా మంది హాజరయ్యారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి ద్రోణంరాజు బుచ్చి నారాయణమూర్తిగారు ప్రముఖ సహకారోద్యోగులకు, సహకార నాయకులకు, తాలూకాలోని సహకార అభిమానులను ఎరుకపరిచారు. తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యార్లగడ్డ చంద్రరావు నాయుడుగారు ఉపన్యాసము మొదలుగారు. శ్రీ చెన్నరాజధాని సహకార పరపతి సంఘముల అడిషనల్ జాయింటు రిజిస్ట్రారుగారైన రావుసాహెబ్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు ప్రారంభోపన్యాసము గావించినారు.

తరువాత సభా అధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు తమ అధ్యక్ష ఉపన్యాసము ఒసంగిరి.

ఈసందర్భములో వ్యవసాయ పారిశ్రామిక వస్తుప్రదర్శనము గావింపబడెను.

వ్యవసాయ, నరసరి, అట్ట మొదలైన వాటికి కొన్ని బహుమతులు ఇవ్వబడెను.

పాలకోడేరు, అత్తిలి భీమవరం, రాయలం, కృష్ణరుకుం, సహకార సంఘములకు బహుమతులు ఇవ్వబడెను.

రజతోత్సవములు

భీమవరం తాలూకా పుభయ స్థానిక సహకారసంస్థేశములు రజతోత్సవము బందరు వాస్తవ్యుడు కృష్ణాకో. ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ నాయుడుగారు-భీమవరం తాలూకా సహకారుల కోరికప్రకారము బ్రాంచి బ్యాంకుకు భవనముకట్టుటకు యేర్పాటు చేస్తున్నామని అన్నారు. భీమవరంలో కాలేజీస్థాపనకు తమ ఆమోదాన్నును వెలిబుచ్చి తాముకూడ బ్యాంకుకుండి విరాళ మిప్పించెదమని వాగ్దానంచేశారు. సహకారసంఘములయొక్క, యూనియనుల యొక్క స్థితిగతులను విపులీకరిస్తూ మాట్లాడారు.

రాష్ట్రసీమ సహకారనాయకులు శ్రీ వి. ఆర్. సత్యనారాయణగారు రజతోత్సవ స్మారకోపన్యాసము గావించిరి.

శ్రీ విమలానంద భారతీస్వాములవారు

కుత్తాలం పీఠాధిపతులైరి

బందరు, డిసెంబరు 22: శ్రీ మౌనస్వాములు (పూర్వాశ్రమంలో బాపట్ల నివాసులు అచ్యుతన శివయ్యగారు) తిరునల్వేలిజిల్లా కుత్తాలంలో సిద్ధేశ్వరపీఠమును స్థాపించి వృద్ధిచేసి కొన్నిలక్షలరూపాయల ఆస్తినికరించి తమ 85 వ ఏట నిరుడు పరమపదించారు. అనంతరవారసునుడు తమ జీవితకాలంలోనే నియమించనలేక పోయినారు ఆంధ్రదేశవాసియై ఘనాని లక్షణాలుగల వారికి పీఠాన్ని అప్పగించవలసిందని విల్లువ్రాసి ట్రస్టీలపరం చేశారు.

శ్రీ మౌనస్వాములు కోరినలక్షణాల వ్యక్తి మీరే యని పిల్లుపురావటంచేత శ్రీ విమలానంద భారతీ స్వాములవారు 16-12-44 న పీఠాధిపత్యం వహించటానికి కుత్తాలం వేంచేశారు.

శ్రీ స్వాములవారు బందరువాస్తవ్యులు పూర్వాశ్రమంలో కె. టి. రామారావుగారు. నోబుల్ హైస్కూలులో చాలకాలం ఉపాధ్యాయులుగా వున్నారు. శ్రీ కల్యాణానందస్వాములవారివద్ద ఆశ్రమ స్వీకారం పొందారు. భృంగేరీ పీఠాధిపతుల కృపాపాత్రులు చేశారు. సంస్కృతంలో విశేషపాండిత్యముగల సంపాదించారు. భాష్యక్రియలలో పలువురకు పాఠాలు చెప్పుచున్నారు.

ఉత్కళ రాష్ట్ర నూతన రాజధాని

పూరీ, డిశంబరు 19: అత్యంతప్రాచీన పట్టణమగు భువనేశ్వరమును ఉత్కళ రాష్ట్ర నూతన రాజధానిగా ఒరిస్సాప్రభుత్వమువారు నిర్ణయించిరని తెలియుచున్నది. భువనేశ్వరము కటకమునకు 16 మైళ్ల దూరములోనున్నది పూర్వ మది ఉత్కళ రాజధానియనందలి చేపారీ వంశరాజుల రాజధానియై యుండెను. (అ. ప్రె.)

ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభలు

పెనుగొండ సమావేశం తీర్మానాలు

పెనుగొండ, డిసెంబరు 17: నేటి ఉదయం ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారకుల సభలో శ్రీ మోటూరి సత్యనారాయణగారు (అమరణ పర్యంతదీక్షకొరకు సమర్పణలు కావాలి తెలుగు, హిందీలలో ఉభయభాషలలో పాండిత్యం సంపాదించి భాషాసేవ చేయాలి. పెద్దలు సాంగత్యంవల్ల చప్పలవల్ల ప్రయోజనముంటుంది ఇప్పటికి దక్షిణదేశంలో 1500 ప్రచారకులున్నారు. స్వాధ్యాయాన్ని వృద్ధిచేసుకుంటూ నైతిక్యంతో పనిచేస్తే తొందరగా స్వాతంత్ర్యము పొందగలదు తామని గంభీరోపన్యాసమొసంగారు.

తీర్మానాలు

సాధారణ సమావేశములో యీ దిగువ తీర్మానాలు గానింపబడినవి.

(1) శ్రీ॥ శ్రీ॥ సద్గురు దండు నారాయణ రాజుగారి అకాలమరణముకు చింతిలుచూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాక.

(2) దక్షిణ భారత సభవారు తాము ప్రకటించే గ్రంథాలలో ఉర్దూమాటలకు బదులు సంస్కృత శబ్దములను సమానార్థము నిచ్చు హిందీమాటలను ఉపయోగించుట్లు యిచ్చే యిస్తుము జరుగుచున్న ప్రచారం కన్న ఎక్కువ ప్రచారం జరుగునని ఈసభ వారు అభిప్రాయ పడుచున్నారు.

(3) హిందీ ప్రచారకులు సాహిత్యము యోగ్యత వృద్ధిచేసికొనుటకు అధ్యయన తరగతుల నేర్పాటు చేయవలసినదిగా దక్షిణ. ప్ర. సభవారిని కోరడమైనది.

4 ఉర్దూలిపితోపాటు దేవనాగరి లిపికూడా ఉపయోగింప అనుమతి నిప్పించవలసినదిగా సైమాను ఉస్మానియా యూనివర్సిటీవారిని కోరడమైనది.

5. సర్కారు ఉద్యోగులకు రెండవ భాషగా హిందూస్థానీని తీసుకొనువారు, ఉర్దూ దేవనాగరి లిపులలో తమ కిష్టమైన లిపిలో పరీక్ష నిచ్చుటకు మదరాసు గవర్నమెంటువారిని అవకాశము కల్పించవలసినదిగా కోరడమైనది.

6 దేశభాషలన్నిటిలోనూ, ఒకే రూపము గల వైజ్ఞానిక సాంకేతిక పదములుండుట ఆత్మగౌరవము గాన ఆయా దేశభాషల ప్రతినిధివర్గ మేర్పరచి అట్టి పారిభాషిక పదములు మాదిరి నిఘంటువు తయారు చేయించి అట్టి పదములనే పరిషత్ గ్రంథములలో ఉపయోగించునట్లు ఏర్పరచవలెనని ఆంధ్ర విశ్వవిద్యాలయపు బోర్డువారిని యీ సభవారు కోరడమైనది.

నూతన కార్యవర్గం

నూతన సంవత్సరానికు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘమున యీ దిగువ వారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు : శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు, ఉపాధ్యక్షులు:- శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు. కోశాధిపతి శ్రీ యర్నేని లక్ష్మీనారాయణ చౌదరిగారు సభ్యులు:- శ్రీ ప్రేలేటి నరసింహమూర్తిగారు పెనుగొండ. శ్రీ కొమాంగూరి శేషగోపాచార్యులుగారు కాకినాడ. మరి 9 గురు సభ్యులు ఎన్నుకోబడిరి.

పోటీలు

సాయంకాలము 6 గంటలకు హిందీలో ఉపన్యాసపోటీలు జరిగినవి. ప్రవీణతకు వాక్చాతుర్యమునకు శ్రీ నందూరి శోభనాద్రీశ్వరాచార్యులు, శ్రీమతి యం. మణిక్యాంబ, శ్రీ పద్దిపర్తి రాజారావు, శ్రీ కం. సం. మూర్తిగార్లకు బహుమతులు ఇవ్వబడెను.

తదనంతరము జేవదాసు నాటకం ప్రదర్శించిన నటకులకు ఖద్దరు శాలువలు బహుమతులు ఇవ్వబడెను.

ప్రేక్షకులను, అతిథులను, కొనియాడుచూ ఆహ్వానసంఘం తరపున శ్రీ మాదంబుచ్చిలింగప్పగారు ధన్యవాదము లొసంగారు. శ్రీ జన్వాది లక్ష్మీజ్యోనాయుడుగారు తుది ఉపన్యాసము గావించుచూ అధ్యక్షు, ప్రారంభకులను, అతిథులను సభ జయప్రదముగా జరుగుటలో తోడ్పడినందులకు అభినందించుచూ సభను ముగించారు.

వచ్చేసంవత్సరము మహా భళు తూర్పు గోదావరిజిల్లావారు ఆహ్వానించారు.

హైదరాబాదులో దాంపత్య వృద్ధి

ఒక్కరోజున 801 పెళ్ళిళ్ళు

హైదరాబాదు, డిసెంబరు 19: గ్రేడ్ మెన్న 14 గో తారీఖున ఒక్కరోజులో 801 పెళ్ళిళ్ళు కోలాహలంగ జరిగినవి. దేశంలో ఎక్కడైనాసరే ఒక్కనాడే ఇన్ని జరిగి ఉండవు. ఇది అపూర్వమే.

దీనికి కారణ మేమిటి అంటే కుటుంబరుల దాంపత్యానుభవి ధనవంతుడ ప్రేరణగా తోస్తోంది. పెళ్ళయినవాళ్ళకి జీతంతో ఇన్నేళ్ళ బత్తెం ఎక్కువ చేస్తామని ప్రభుత్వం ఈమధ్య ప్రకటించింది. అందుకే మొహరం రాబోతోంది. ముస్లిముల పెళ్ళిళ్ళు అప్పుడుకూడదు. కనుక కూడా ఇన్ని పెళ్ళిళ్ళు జరిగిఉండవచ్చు.

శ్రీ ఎమ్. తిరుమలరావు గారి అభ్యర్థిత్వము

కాదభూషి అనంతశయనంగారు బలపరచుట

కాకినాడ, డిసెంబరు 15: శ్రీ మాడభూషి అనంతశయనంగారు శ్రీ క్రింది ప్రకటన గావించుచున్నారు. స్టేటుకౌన్సిలుకు శ్రీ ఎం. తిరుమలరావుగారిని కాంగ్రెస్ అభ్యర్థిగా నియమించడము చాలయుక్తమైనది. ఈ విషయమై శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారు చేసిన ప్రకటనలో తాను, (రుక్మిణమ్మగారు) శ్రీ కోటి రెడ్డిగారున్ను కలసి అందరి అభ్యర్థుల యొక్క అర్హతలను బాగుగా గమనించి శ్రీ తిరుమలరావుగారిని ఏకగ్రీవముగ నియమించినట్లు స్పష్టపరచుచున్నది. జాతీయోద్యమము నామోదించి మిగిలిన అభ్యర్థులెల్లరున్ను తమ తమ అభ్యర్థిత్వమును వదలుకొనకపోవుట మిక్కిలి శోచనీయము. కాకినాడ సమావేశములో నాతోనుండిన ఆంధ్ర తమిళనాడు నాయకులున్ను శ్రీ తిరుమలరావుగారి నియామకమును హర్షించి యామోదించుచు, శ్రీ తిరుమలరావుగారికి ఎన్నికలో విజయము గల్గుటకు బయటనుండు వారెల్లరు తీవ్రప్రయత్నము చేయవలెనని కోరుచున్నాను.

జెయిలులోని వోటర్లకు వోటుచేయ హక్కులేదు

తిరుపతి, డిసెంబర్ 15: తిరుపతి పురపాలకసంఘ అధ్యక్షులును, స్టేటుకౌన్సిల్ బై-ఎలెక్షన్ అభ్యర్థియైన శ్రీ యం. శ్రీనివాసాచారిగారు గతిలెలో ప్రభుత్వము వారికి, డిటెన్యూగాయున్న వోటర్లకు వోటుచేయుహక్కు యివ్వవలయునని వ్రాసియుండిరి. కాని ప్రభుత్వమువారు అట్లు చేయుటకు నిరాకరించిరి. (స్వ. వి.)

ఉపాధ్యాయ పండిత పరిషత్తు వార్షికసభ

పెనుగొండలో సమావేశమగును

ఈ పరిషత్తుయొక్క 14 వ మహాసభ డిసెంబరు 31, జనవరి 1 తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండలో జరుగనుగుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారధ్యక్షులుగా నుండుటకును, పశ్చిమగోదావరిజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంథి వేంకటరెడ్డిగారు మహాసభను ప్రారంభించుటకును, శ్రీయుతులు రాయప్రోలు సుబ్బారావు, కోరాడ రామకృష్ణయ్య, గంటిజోగి సోమయాజిగార్లు పన్యాసము లిచ్చుటకును అంగీకరించిరి.

తీర్మానాదికములను 27 వ తేదీలోగా ప్రధాన కార్యదర్శి కందజేయవలెనియు, కవితాగోష్ఠిలో బాల్గొనదలచువారు 27 వ తేదీలోగానే పరిషత్కార్యదర్శికి కానలికి వ్రాసికొనవలెనియు కార్యదర్శి పల్లెకొండ రంగయ్యగారు వ్రాయుచున్నారు.

భార్యను, ఆమె స్నేహితుని చంపుట

భర్తకు 1 సం॥ శిక్ష

కడప, డిసెంబరు 18: కడప సెషన్సు జడ్జిగారైన జె. ఏ. పింటోగారు రాజంపేట తాలూకా పుల్లంపేట గ్రామవాస్తవ్యుడైన కె. సెంచెలుగారిని ఇం. పీ. కో. 304 సెక్షన్‌క్రింద దోషిగా భావించి 1 సంవత్సరము కఠినశిక్ష ఒసగిరి.

ముద్దాయి అయిన పెంచెలుగాడు జూన్ నెల 9 తేది పుల్లంపేటకు సమీపముగా ఉండు తాటితోపుకు తాటిఆకులు ఈతముండలు తెచ్చుటకై పోగా అచ్చట తనభార్య అయిన లక్ష్మియున్ను, ఆమె స్నేహితుడగు నరసిగాడున్ను వ్యభిచరించుట తన దృష్టికి పడగా, ఆకస్మికముగా కలిగిన ఉద్రేకము వల్ల తనచేతిలో ఉండిన బెచ్చుగొడ్డలితో వారి ఇద్దరి తలలను నరికి వానిని పుల్లంపేట పోలీసు స్టేషనుకు తీసుకొనిపోయి హెడ్‌కాన్‌స్టేబిలు ఎదుటపెట్టి, తాను స్వయంగా నేరమును ఒప్పుకొనెను.

సెషన్సుకోర్టులో ముద్దాయిపై నేరము చదువగా ముద్దాయి ఆకస్మికముగా తన భార్యను, ఆమె స్నేహితుని వ్యభిచరించుచుండగా చూచుటచే కలిగిన ఉద్రేకమువల్ల చంపినట్లు అంగీకరించెను.

జడ్జిగారు ఆకాలమరణమును అంగీకరించి ముద్దాయికి 1 సం॥ కఠినశిక్ష ఒసగిరి.

విజయనగరం మునిసిపాలిటీరద్దు సూచన

మదరాసు, డిసెంబరు 19: విజయనగరం మునిసిపలు సంఘమునందు పార్టీ తగవుల యొక్కవైపరీపాలన సరిగ జరుగుట లేదని తెలిసి లోకలు బోర్డుల ఇన్‌స్పెక్టరుచే విచారింపగ కౌన్సిలు తన అధికారములను దుర్వినియోగపరచినట్లు, ప్రజాక్షేమమును నిర్లక్ష్యం చేయుచు స్వార్థంతో పని చేయుచున్నట్లు తెలిసెను. మరియు ప్రజలకు ప్రస్తుతసంఘమునందు విశ్వాసము పోయినదని తెలిసెను కనుక సదరుసంఘమును ఏల రద్దు చేయరాదో నెలరోజులలోగా తెలియజేయుడని ప్రభుత్వంవారు మునిసిపలు సంఘానికి నోటీసు యిచ్చిరి.

నాజూకు ప్రజలు ఎప్పుడు మా బట్టలనే కోరుతారు

తువాళ్లు

ప్రక్కగుడ్డలు

మంచి డిజైనులు

● నయనానందకరమగు పేడులు

అద్భుతమైన రంగులు

మోహన్‌రాం అండ్ కంపెనీ,

రాంనాడ్ రోడ్ : : : : మధుర.

దిగువచోట్ల గూడ దొరకును:

ఈశ్వరలాల్ స్టోర్సు, మహాల్ వడంపోకిట్ స్ట్రీట్, మధుర.
మనోహర్ స్టోర్సు, యిర్టు వేలివీధి, మధుర.
చంద్రశేఖర్, స్వదేశి స్టోర్సు, సౌత్ మాసీవీధి, మధుర.
మురళి క్లాత్ స్టోర్, యిర్టు వేలిస్ట్రీట్, మధుర.
కామధేను టెక్‌స్టయిల్సు, యిర్టు మారెట్‌వీధి, మధుర.

జాబులు యింగ్లీషులో గాని అరవములో గాని వ్రాయుడు.

అధ్యక్ష మధుర్ బాబు శక్తిఔషధాలయ, ఢక్కా.

హెడ్డాఫీసు : ఢక్కా (బెంగాల్) బ్రాంచీలు : ఇండియా, బర్మా అంతటను కలవు.

మద్రాసు బ్రాంచి : 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ : శరీరమునకు బలము చేకూర్చి, ఊపిరితిత్తులు, శిరస్సుల నిర్మాణమును చక్కబరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తమగు ఊపిరితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. ఖరీదు శేరు రు. 10/- (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ : మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానములతో సేవించిన యెడల, నాడీ బలక్షయ వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్ల గాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతకు గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. ఖరీదు తులము రు. 32/-.

3. వసంతకుసుమాకరరసము:

ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు రామబాణమువలె పనిచేయు అమోఘమైన శాస్త్రీయ చికిత్స. అతిమూత్రమును పోగొట్టును చక్కెరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. ఖరీదు 7 మాత్రలు రు. 4-3-6.

ప్రాప్తయిటర్లు:—అధ్యక్ష, మధుర మోహన్, లాల్ మోహన్, శ్రీ ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

ఆంధ్ర రహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్ఠమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

చక్కనిపనితనము! ఖర్చులేని నడక!! సరసమైన ధర!!!

జలీలు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును యెంతలోతు బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెద్దులుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమున్నవి. సాధారణము యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లర్సుతోను, షాఫ్టింగులతోను తయారుచేయబడినవి. కాబట్టి రిపేరుఖర్చులు అవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలనుల తొట్కెనలు బావిలోతునుబట్టి యియ్యబడును. నాలుగుజతల యెద్దులతో రోజు నాలుగుమోటల నీళ్లు రెండు యెద్దులతోనే వచ్చును.

మాన్యుఫాక్చరర్సు:

సైక్లోపెడు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

NEW INDIA ASSURANCE Co. Ld.

H.O: BOMBAY

IS India's Foremost India's Best

TRANSACTS

LIEE

FIRE

MARINE

ACCIDENT

ASSETS NEARLY SEVEN CRORES

MADRAS BRANCH: 4/5 FIRST LINE BEACH

కురుపులకు నిరపాయమైన చికిత్స





యుద్ధప్రయుక్తముచేత అతిమృదుత్వగా చేయబడినది.

నిరపాయముగా వుండుటకై స్టెరిలైజు చేయబడినది.

పురాతన పద్ధతియైన వేడినీళ్లకాపు కురుపులను అతి శీఘ్రముగా చిటుకునట్లు చేస్తుంది. పుడుకు నీళ్లలో ముంచి, నీటిని గట్టిగా పిండివేసిన స్టెరిలైజు చేసిన కాటను వూలులో కాపుకావాలి. వాటర్‌ప్రూఫ్ గుడ్డలో కాటన్ వూలును చేర్చి వైనవుంచినయెడల ఆవెచ్చదనము ఎక్కువసేపు వుంటుంది. కురుపు చిటుకునప్పుడు ఆ రసి ఇతర చోట్ల అంటకుండా జాగ్రత్తగావుండాలి. వెచ్చని క్రిమిఘ్నౌషధములోముంచిన కాటన్ వూలుతో ఆ పుండును రెండువైపు అనుంచి శుభ్రముగా తుడిచివేయాలి.

ఖటావ్ కాటన్ వూలు వ్యాధి ఇతరచోట్ల అంటకుండా చేయుటకై స్టెరిలైజు చేయబడినది. వాపు ప్రదేశమును కట్టు కట్టునపుడు ఏవిధమైన బాధ కలుగకుండా అది అతిమృదువుగా వుంటుంది.

SUN BRAND

ఖటావ్

ఎ జ్ఞాపకార్థం కాటన్ వూలు.

సూర్యుడు మార్కు — సర్జరీ నియామకములు. భారతదేశమునందు అంతటను అనుభవమున్న సర్జనులు ఖటావ్ వూయినే కోరవారు — సింహము మార్కు

ఎ ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్, లైకుల్లా, బొంబాయి.

KM 29-Telugu.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

యుద్ధపరిస్థితులవల్ల రాబోవు క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శలవులకు కన్సెషన్ యిచ్చుటకుగాని, స్పెషల్ ట్రైయినుల వసతులుచేయుటకుగాని వీలు పడదని తెలియజేయుటకు రైల్వే కంపెనీవారు చింతించుచున్నారు.

అది చెయ్యవచ్చు— అల్లాగ జరుగుతూనే వుంది

యావన్మంది చేసే పనివల్ల

దొంగ పత్రికలు

నశించగలవిధము

సరకును నిలవచేసి, దొంగలాభాలు పొందుతూ, ఎక్కువ ధరలు అడుగుతూ పేద ప్రజలు తమ అవసరాలను తీర్చుకొనలేకుండా చేసే పాపయజమానులు సంఘంలో మోసకారులు. వారే దొంగవర్తకులు; దురాశాపరులు; దుర్మార్గులు. న్యాయా న్యాయవివక్షత లేనివారు. వారు ఎంతటికఠోరశిక్షకయినా అర్హులు. కాని, సరకులుదాచినోవారు పిర్యాదుచేయుదానికి ఇష్టంలేని కారణంచేత వారు తరచు తప్పించుకుంటూపోతున్నారు. దొంగవ్యాపారాలను నిర్మూలించడానికి మనమంతా పోలీసువారికి సహాయపడాలి. కేవలంపోలీసు దొంగవర్తకులను అణగద్రొక్కివేయలేరు. మనం చదవడం మాత్రమే చాలదు. మనం యావన్మంది దొంగవర్తకుల సమాచారాలను తెలుపుతూవుండేనే ఈదుర్మార్గం పూర్తిగా నశిస్తుంది.

నాలుగు ముఖ్యమైన విషయాలు ఇవిగో:-

1 దొంగవర్తకం ప్రజలకు ఎంత హానికరమైనదో తెలుసుకో.
2 సరకులనుదాచినోవారికి దాచిన మిస్తున్నారని తెలుసుకో
3 ప్రతివాడు కంట్రోలు రేటులకంటె ఎక్కువధరకు అమ్మబడుతుంటే దొంగ వర్తకం నడుస్తుందని తెలుసుకో.
4 ఈ దుర్మార్గులను నాశనం చేసే నిమిత్తం పోలీసువారికి తావలసినది సమాచారం మాత్రమేనని తెలుసుకో.

అందరూ తల్చుకొని చేస్తే దొంగ వర్తకం నశిస్తుంది

AAA 1367 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

ఆంధ్రరాష్ట్రపత్రికా రచయితల సంఘం

మద్రాసులో జరిగిన కార్యవర్గ సమావేశం తీర్మానం

మద్రాసు, డిసెంబరు 19: ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘపు కార్యవర్గ సమావేశం ఆంధ్రపత్రికా కార్యాలయంలో 17 వ తేదీన శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారి అధ్యక్షతన, 18 వ తేదీన శ్రీ కార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగినది. ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను.

(1) ఆంధ్రపత్ర సంపాదకులు శ్రీ కార్ల వెంకటేశ్వరరావుగారు ఈ సర్వసభ్య సంఘపు వర్షంకు ప్రెసిడెంటుగ ఏకగ్రీవంగ ఎన్నుకోబడిరి.

(2) ఆంధ్ర దినపత్రికలలో సంపాదక వర్గమునకు చేరినవారియొక్కయు, జిల్లాలలోని పత్రికా విలేఖరుల యొక్కయు జీతములు బత్తెముల విషయమై ఆంధ్ర రాష్ట్ర పత్రికారచయితల సంఘంవారు గానించిన తీర్మానములు పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులకు యస్. ఎ. బ్రెల్వీగారికి పంపబడినవి. ఈ తీర్మానములను రాబోవు సంపాదకులసభ స్థాయిసంఘమునందు చర్చకు పెట్టుటకు అంగీకరించుచు బ్రెల్వీగారు ప్రత్యుత్తరమంపిరి. ఈ కారణముల్లో మద్రాసు నగరంలోవున్న కార్యవర్గసభ్యులు మద్రాసులోని ఆంధ్ర పత్రికల ప్రొప్రైటర్లతో ఈ విషయమై సంప్రదింపవలయుననియు, గుంటూరులో దేశాభిమాని పత్రిక ప్రొప్రైటరుతో సంఘపు జెనరలు కార్యదర్శి శ్రీ బి. సోమయాజులుగారు సంప్రదింపవలెనని కార్యవర్గంవారు తీర్మానించిరి.

(3) కీ॥ శే॥ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి పేట ఒక స్మారకము నేర్పాటుచేయుటకై శ్రీయుతులు శుభ్రసారు, హెచ్. వెంకన్న, బి సోమయాజులు, పి సుబ్బారాయుడు, కంభంపాటి సత్యనారాయణ' టి కె. శ్రీమన్నారాయణాచారి బి రమణారావు పి. సూర్యప్రకాశరావు (కన్వీనరు)గార్లు ఒక ఉపసంఘంగ నియమింపబడిరి.

(4) కర్నూలు మునిసిపలు కమిషనరుగారు ఈనెల 7, 9 వ తేదీలయందు మునిసిపలుసంఘ సమావేశాలలో స్థానికపత్రికా ప్రతినిధుల విషయమున చూపిన అమర్యాదను శ్రీ హెచ్. వెంకన్నగారు సంఘం వారికి వివరించిరి. కర్నూలులోనుల్లా పత్రికా రచయితలసంఘంవారు ఈ విషయమై గావించిన తీర్మానాన్ని కూడ సంఘంవారు చర్చించిరి. అందుపై యిది చాలా ప్రాముఖ్యమగు విషయమనియు, పత్రికారచయితల ఇబ్బందులు అసౌకర్యాలు విషయమై ప్రభుత్వమువారు వెంటనే విచారణ సలుపవలయునని ఒక తీర్మానం గావింపబడెను.

(5) కార్యవర్గసంఘసమావేశములను ఆంధ్రపత్రికా కార్యాలయములో జరుపుటకు అనుమతి యిచ్చిన శ్రీ శంభుప్రసాదుగారికి కృతజ్ఞత తెలుపుచు మరొక తీర్మానం గావింపబడెను.

కర్నూలు మునిసిపలు కమిషనరు చర్య

పత్రికా విలేఖరుల నిరసన

కర్నూలు, డిసెంబరు 16: కర్నూలు పత్రికా విలేఖరుల సంఘమువారియొక్క అత్యవసర సమావేశం నిన్నసాయంత్రం శ్రీయుత వి. ఏ. పానికర్‌గారి అధ్యక్షతను జరిగెను. యీనెల 7 వ తేదినాడు జరిగిన పురపాలక కౌన్సిలు సమావేశములో ఒకవిలేఖరి చైర్మన్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచుండగా మున్సిపల్ కమిషనరు శ్రీ సి. పి. సుబ్బాన్నాయుడ్డుపచ్చి మాట్లాడవద్దని అభ్యంతరంపెట్టినందుకు అతనిచర్యను ఖండించుచు, తీర్మానముచేసిరి.

సంఘమువారు కౌన్సిలు మీటింగులలో గాని మరి ఛేర్మన్ గారితోగాని ఐలేఖరులు మాట్లాడుచున్నప్పుడు కమిషనరు అడ్డంకాకుండ యుండేటట్లు ప్రభుత్వమువారు కమిషనరుకు హెచ్చరిక యివ్వవలసినదని ప్రభుత్వాన్ని కోరియున్నారు.

మదరాసు హైదరాబాదు జట్ల క్రికెటు పోటీ

మదరాసు, డిసెంబరు 18: రంజీట్రోఫీ క్రికెటు పందెములలో మదరాసు హైదరాబాదు జట్లమధ్య జరుగవలసిన ఆట యీనెల 23 వ తేదీనుంచి కాలుగురోజులు యం. సి. సి. ఆవరణలో జరుగుతుంది మదరాసు జట్టులో యీక్రిందివారు ఆడ్డారు— సి. పి. జాన్‌స్టన్ (కెప్టెన్) ఏ అనంతనారాయణన్, సి. ఆల్వా. ఓ. యస్ కృష్ణరావు యం. జే. గోపాలన్, ఆర్ జార్జి. ఎ. జి. రామ్సింగు, యస్. యస్. రిచర్డ్సన్ యం. రాబిన్సన్ సి. ఆర్. రంగాచారి, యం. ఓ. శ్రీనివాసన్.

రిజర్వులు ఎం. స్వామినాథన్ కే. యస్ కణ్ణన్, టి. యస్. పరాంకుశం.

వ్యవసాయదారుల ఋణాలు

డా॥ బి. వి. నారాయణస్వామిగారు విచారింపవలయుననబడికి

మదరాసు, డిసెంబరు 18: వ్యవసాయదారులు సహకారసంఘములకు ఋణము లెత్తవలసి తీర్చుచున్నారు. యింక ఎంత ఋణాలు బాకీపడుచున్నారు. పంటల ధరలు పెరుగుటవారి కెంతవరకు లాభకరమైనవి, అను విషయములు విచారించి రెవెన్యూ బోర్డువారి సూచనపై ప్రభుత్వవారు డా॥ బి. వి. నారాయణస్వామి, ఎం. ఎ. పి. హెచ్. డి. బి. కా. బాట్ల, పచ్చయప్పకాలేజి ప్రిన్సిపాలు గానిని నియమించిరి. ఈ పనికై మొత్తము ఖర్చులు వారికి రూ 1000 యిత్తురు

నిన్న జబరలు ఆస్పత్రిలో మంగళవారం 45 వ ॥ మంది డాక్టరు పరీక్షచేయుటకు ముందే ఆకస్మాత్తుగ మరణించెను.

డిటినూల్వల మార్పు

తంజావూరునుంచి 70 మంది రాజకీయ నిర్బంధితులను వేలూరు జైలుకి నిన్నటి దినం మార్చిరి.

దీపాల నియమాలు సడలించుట

ప్రభుత్వంవారిట్లు ప్రకటించిరి: ఇపుడు అమలునందున్న దీపాల త్రుంపు నియమాలు యికముందు మదరాసు, కాకినాడ, విశాఖపట్నం నగరములకు 25 మైళ్లలోపునే కత్తిరించును. ఇతరచోట్ల నియమాలు రద్దు చేయబడెను.

కాంగ్రెసులో కొత్త వికాసం రావాలి

శ్రీ పటేల్ ప్రసంగం

మద్రాసు, డిసెంబరు 20: "కాంగ్రెసులో నూత్నవికాసం, నూత్న తేజం రావాలంటే ఆ భారం విద్యార్థులపైనే ఉంది. కాంగ్రెసుకు మళ్లీ జీవంపోయ్యాలి. దేశంలో నెలకొన్న నిస్పృహ, నిరాశ మెల్లిగా కరిగిపోతున్నట్లు కనిపిస్తోంది. మనం స్వాతంత్ర్యానికై అంగుళం అంగుళానికీ పోరాడవలసివుంది" అని బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి యస్. కె. పటేల్‌గారు నిన్న సాయంత్రం గోఖలేహాలులో ఇండియన్ స్టూడెంట్స్ కాంగ్రెసు అధ్యక్షుడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుచూ చెప్పారు శ్రీమతి అమ్ము స్వామినాథన్ అధ్యక్షత వహించింది.

పటేల్‌గారిట్లా చెప్పారు: "ప్రజల్లో కొత్త ఉత్సాహం నెల్లివిరియాలి మనమంతా తన వెనకనే నడవస్తామని మహాత్మునికి విశ్వాసం కలుగజెయ్యాలి. మన నిబద్ధతల మట్టుకెట్టుకోవాలి.

ఇప్పుడు మంత్రివర్గాలు మళ్లీ వస్తే ఏదో చెలగ చెడతారనుకోవటం వట్టి భ్రమ. రైతులు, కార్మికులు, విద్యార్థులు మున్నగువారందరినీ కాంగ్రెసు బావుటాకిందకు తీసుకురావాలి. కార్మికుల శ్రేయస్సుకోసం కాంగ్రెసు మొదటినుంచి కంకణం కట్టుకుంది. విద్యార్థులు కాంగ్రెసు సభ్యులచే ప్రచరచబడ్డు. మహాత్ముని చతుర్దశ సూత్రాలు అనుసంధానచ్చు. కాంగ్రెసు ఉద్యమానికి నా కమ్యూనిస్టు సోదరులు అడ్డు రారని నా ప్రార్థన".

గాంధీజీ నాయకత్వంలోనూ, కాంగ్రెసు కార్యక్రమంలోనూ, విశ్వాసాన్ని వెలిబుచ్చుతూను అరియలూరు సభా తీర్మానాల పునశ్చరణ చేస్తూనూ సభవారు తీర్మానించారు.

జవాబ్ ఒబీదుల్లా, ముత్తురంగ మొదలయ్యారుగారలు మట్లాడాక వందేమాతరం పాటతో సభ ముగిసింది.

తమిళనాడు ప్రశంస

మదరాసు, డిసెంబరు 20: యస్. కె. పటేలుగారు నేడు మదరాసు విడిచిపోవుచు ఈ క్రిందిప్రకటన గావించిరి.

"గత నాలుగైదురోజులలో నేను తమిళనాడునందు సంచారంచేసి పలువురు కాంగ్రెసు ప్రచారకులను కలుసుకొంటిని. గత రెండేండ్లలో ఎన్నికష్టాలు పడినా యీ రాష్ట్రమునందు నిరోధశక్తి పోలేదు. సాధారణ కాంగ్రెసువారిలో క్రొత్త విశ్వాసము బయలుదేరినది. అదియునటి నాయకులు తమంతతామే తలపెట్టిన కాంగ్రెసుచర్యలు కొనసాగించుటకు శుభసూచకము తమిళనాడు గాంధీని పూర్తిగ అనుసరించునని నాకు నమ్మకం కలిగింది విద్యార్థులు కాంగ్రెసు కార్యక్రమమునందు చూపుచున్న శ్రద్ధ ప్రశంసార్హము. భారత స్వాతంత్ర్యోద్యమమున యీరాష్ట్రం తగిన స్థానమలంకరించునని నమ్మకం నా కెట్టి సందేహములేదు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 20:

బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 49 0-0 పెట్టాలంగారు తులం 70 8-0. వీరువెండి తులము 100 కి (రెడి) 132-0-0 తులం వెండి 1 కి 1-6 0

పేర్పులాకు. ప్రత్యేక.

మదరాసు రేడియో

డిసెంబరు 22 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 పి. యం. లక్ష్మి, వి. ఏ. అమ్మణ్ణి మ॥ 1-0 రేడియో మహిళామండలి (తెలుగు) మ॥ 2-10; సా॥ 7-15 యం. యస్. చేలు స్వామి. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥8-15 శ్రీమతి రాధాకృష్ణశాస్త్రి (వీణ) రా॥ 8-0 గ్రంథపరిచయం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 6-50 రసతరంగిణి జి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 కర్ణజననం-శ్రీ యం, సూర్యనారాయణమూర్తిచే తెలుగు హరికథా కాలక్షేపం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥8-45 యస్. ఆర్. మీనాక్షి సుందరం. సా॥ 6-0; రా॥ 8-0 యం. యం. మాణిక్యపిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

బహుమానము రు. 1,000.

మెనోరైస్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో తక్కువపరచును. వెల రూ. 5-8-0 మెనోరైస్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 సం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప బాధరము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

'లయన్ బ్రాండ్' హోసైరీ మాత్రమే వాడుడు

ఇండియాలో ముఖ్యమైన, గొప్ప హోజరై మాన్యఫాక్చరరుల ప్రొడక్టులు. నాణ్యాదనములోను చాలకాలము మనుటలోను నాజూకుదనములోను పేరుగాంచినవి.

- బనియనులు
- అండర్ వేరులు
- స్పోర్టు షర్టులు
- స్లిప్ ఓవర్లు
- పుల్ ఓవర్లు
- స్త్రీలబ్లౌసులు, కోటులు

ప్రతి మంచి షాపులోను దొరకును

జాబులు యింగ్లీషులో గాని అరవములో గాని వ్రాయుడు.

THE MADJRA KNITTING COMPANY
MADURA S. (India)



తలిదండ్రులారా!

భారతదేశాన్ని రక్షించటానికి మీ కుమారుడేం చేస్తున్నాడు ఐ.ఏ.ఎఫ్. లో పైలట్‌గా చేరటానికి అతన్ని ప్రోత్సహించండి. అతన్ని గౌరవప్రదమైన పనిచేయనీయండి. భావి భారత సౌభాగ్యమునకు అతడు జయప్రదముగా పాల్గొనటానికి తయారుగానీయండి? ఇదివరకే వందలకొలది తలిదండ్రులు ఐ. ఏ. ఎఫ్. లో యెగరటానికి తమ కుమారులను ప్రోత్సహించి పంపివున్నారు. మీ కుమారుని గురించి గర్వపడండి. అతన్ని నిజమైన పౌరుష కార్యము చేయనీయండి.

అర్హతలు:- సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, వూపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 64 అంగుళములు.

జీతము:- సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆఫీసరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమును నడపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు ఆఫ్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F

మీచోటగల డిస్ట్రిక్టు మేజస్ట్రీటు, పోలీసు కమీషనరు, రిక్రూటింగు ఆఫీసరునుండి దరఖాస్తు ఫారము (I.A.F.Z. 2290) తెచ్చుకొని మీ సమీపమున గల ప్రొవిన్షియల్ సెలెక్షన్‌బోర్డు కార్యదర్శిగారికి పంపుడు.

మద్రాసు: కార్యదర్శి, ప్రొవిన్షియల్ బోర్డు, సెనేట్‌హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్, రిక్రూటింగు టూరింగ్ పార్టీ
C/o డి. టి. ఆర్. ఓ. పుదుపేటలైన్సు. మౌంట్‌రోడ్ పోస్టాఫీసు. మద్రాసు.

లేదా

ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్ రిక్రూటింగు టూరింగు పార్టీ
C/o టి. ఆర్. ఓ. కుబ్బాన్‌రోడ్. బెంగుళూరు.